**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:326 | ఆదివారం జూన్ 28, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# రాష్ట్ర రోడ్లకు ఇక మహర్దశ

## హ్యామ్ రోడ్లకు నేడు సిఎం శంకుస్థాపన

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల రూపురేఖలను మార్చేలా ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) పద్ధతిలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక రోడ్ల పనులకు 28న నల్గొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ మెగా రోడ్డు ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సుమారు రూ. 13,006 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాలను అనుసంధానిస్తూ వేగవంతమైన, సురక్షితమైన , అత్యాధునిక రవాణా సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,092 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 441 రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, వాణిజ్య పరంగా కీలకమైన మార్గాలను బలోపేతం చేసేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. హ్యామ్ విధానం లో చేపట్టడం వల్ల పనులు అత్యంత నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ రహదారుల రూపకల్పన జరిగింది. కనగల్‌లో జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులు, ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నారు. ఈ పనులు పూర్తయితే తెలంగాణలో మౌలిక వసతుల రంగం సరికొత్త మైలురాయిని అధిగమిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.






# సీషెల్స్ పర్యటనలో వృద్ధ తాబేలును చూడనున్న మోడీ

హిందూ మహాసముద్ర ద్వీపం సీషెల్స్‌లో వచ్చే వారం ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ పర్యటన వేళ ఆయన అక్కడ నేషనల్ బోటానికల్ గార్డెన్స్‌ను సందర్శించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన అక్కడ ఓ వృక్షాన్ని నాటనున్నారు. భారత్, సీషెల్స్ మధ్య 50 ఏళ్ల దౌత్య బంధానికి ప్రతీకగా ప్రధాని మోదీ ఈ పర్యటన చేపట్టనున్నారు. సీషెల్స్ జాతీయ దినోత్సవ సంబరాల్లో మోదీ గౌరవ అతిథిగా పాల్గొంటారు. ఇక ప్రపంచంలో ప్రాణాలతో ఉన్న అతి వృద్ధ జంతువును కూడా ప్రధాని మోదీ దర్శించుకోనున్నారు. 1832లో పుట్టిన తాబేలును ఆయన వీక్షించనున్నారు. ఆ తాబేలు పేరు జోనాథన్. ఇప్పుడు అది సుమారు 194 ఏళ్లు ఉంటుందని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అంచనా వేసింది. సుమారు రెండు శతాబ్దాలకు చేరుకున్న ఆ జంతువు ఎన్నో చరిత్రాత్మక సందర్భాలకు సాక్షీగా నిలిచింది. వయసు మీరినా ఆ తాబేలు మాత్రం ఆరోగ్యకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. వెటరర్నీ డాక్టర్లు దాని ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారు. అయితే వయసు రీత్యా ఆ తాబేలుకు కంటి

# సంక్షేమంతో పాటు... అభివృద్ధి కూడా ముఖ్యమే

- కేవలం సంక్షేమంతో అభివృద్ధిని సాధించలేం
- రోడ్లు, ఆస్పత్రులు, స్కూళ్లను అభివృద్ధి చేయాలి
- కులాల పేరుతో హాస్టళ్ల ఏర్పాటు సరికాదు
- కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇదే చేస్తున్నాం
- కేవలం బటన్ నొక్కితే వైకాపా గతేమయ్యిందో చూశాం
- అభివృద్ధిపై గ్రామస్థాయిలో జనసేన ఆధ్వర్యంలో చర్చ సాగాలి



- వైకాపా కులరాజకీయాలతో భ్రష్టు పట్టించే యత్నం
- 11 సీట్లు వచ్చినా తిట్ల దండకం ఆపని వైకాపా నేతలు
- జనసేన నిర్మాణ సారధుల కార్యాచరణ సమావేశంలో పవన్

2లో

# రాజధానిలో రౌడీయిజం చేసే యత్నం

- అమరావతితో మీకేం పని వెళ్లారు
- వైకాపా నేతల తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత




వైసీపీ నేతలకు అమరావతిలో పర్యటించే నైతిక అర్హత లేదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రైతులను పరామర్శించడానికి వెళ్లారా లేక రాజధానిలో రౌడీయిజం చేయటానికి వెళ్లారా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలను రాజధాని రైతులు అడ్డుకోవడంపై హోం మంత్రి అనిత స్పందించారు. 'మీరు వెళ్తే సమస్య వస్తుందని పోలీసులు ముందే చెప్పారు. మీరు వెళ్లిన పెనుమాకలో 90శాతం రైతులు రాజధానికి భూములు ఇచ్చినవారే. రైతులపై రౌడీయిజం చేయడానికి గూండాలని వెంటబెట్టుకుని వెళ్లారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులే తప్పు చేసినట్టు ఇప్పుడు వైసీపీ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ నేతల వెంట వెళ్లినవారిలో ఎంతమంది రౌడీషీటర్‌లు ఉన్నారో డిపా÷–టం÷–మెంట్ దగ్గర మొత్తం సమాచారం ఉందన్నారు. వైసీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తామన్నారు. అమరావతి ప్రజల కలల రాజధాని ఈరోజు శరవేగంగా ముందుకు వెళు తోందని అన్నారు. 2027 నాటికి అమరావతి పూర్తి కావాలని అందరం అహర్నిశలూ కష్టపడుతున్నామని హోం మంత్రి వెల్లడించారు. ఆనాడు అమరావతి రాజధాని అని ఒప్పుకొని తర్వాత మూడు రాజధానుల డ్రామాలాడారని విమర్శించారు.

పేజి 2లో ▶

# దేవుడి భూమి కబ్జా

అర్చకుడే లీగల్ అడ్వైజర్ అవతారమెత్తి టీడీపీ నేతలకు, ఎమ్మార్వోకి సహకారం.



2లో

# పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

- బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎంపి ఇలాగేనా వ్యాఖ్యలు
- అసదుద్దీన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2లో

'ఇంట్లో చెప్పడం కంటే

# చంపేయడమే

కేతన్ హత్యోదంతం లో మరో షాకింగ్ విషయం!





2లో

## ఇవాళ హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన



2లో

# సంపాదకీయం

## ఆపలేని ఆ ఐదు అంటే భయం!

భారతీయ సమాజం మారుతోంది. అనూహ్య వేగంతో మారుతున్న సామాజిక ధోరణులను, రాజకీయాలు పోతోన్న పోకడలను నేను చాలా సంవత్సరాలుగా నిశితంగా గమనిస్తున్నాను. ఒక పెద్ద మార్పుగా కనిపించేది కాలంలో తాత్కాలికమైనదిగాను, ప్రభావశీలతలో అప్రధానమైనదిగాను తేలిపోతుంది. కనిపించే ప్రతి మేఘమూ నిలబడి వర్షించదు. చిరుజల్లు వెదజల్లి సాగిపోతోంది. చెప్పవచ్చిన దేమిటంటే మన జీవనగంగలో ప్రతి ప్రవాహమూ లోతైనది కాదు. ఎండిపోతోన్న తావులు అందులో ఎన్నో ఉన్నాయి.

భారతదేశ చరిత్రలో 1947 ఒక కీలక సంవత్సరం. అదొక కొత్త ఆరంభం. దరిమిలా మన జాతి జీవనంలో అనేక ప్రభావాలు, ప్రాబల్యాలను దేశప్రజలు గుర్తించారు. అయితే అవి చాలా వరకు స్వల్పకాల అద్భుతాలుగా మిగిలిపోయాయి. ఆరంభదశలో ఉన్న మార్పులు అనేకం విశాల ప్రజానీకం దృష్టికెక్కలేదు. అయితే ఈ మార్పులు సంఖ్యానేక భారతీయుల జీవితాలను మౌనంగా ప్రభావితం చేస్తున్నాయి. ఉదాహరణకు గాంధీజీ మహాత్ముడిగా భాసించారు. ఎందరో ఆయన్ను దైవ సమానుడిగా గౌరవించారు. గాంధేయవాదుల సంఖ్య తక్కువేమీ కాదు. గాంధేయ జీవన విధానం, అహింస, సత్యాగ్రహం, చరఖా, పౌర ఉల్లంఘన మొదలైనవి గాంధీ అనంతరం రెండు దశాబ్దాలకు మించి మనగలగలేకపోయాయి. స్వాతంత్ర్యానంతరం శీఘ్ర పట్టణీకరణ పెరుగుదలను చాలా తక్కువ మంది ఊహించారు. మరింత తక్కువ మంది వాతావరణ మార్పును గుర్తించారు. అంతకంటే చాలా తక్కువ మంది సమాజం, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి మధ్య సంకీర్ణ సంబంధాన్ని అర్థం చేసుకున్నారు.

'జోస్యం చెప్పడం ఒక కష్టసాధ్యమైన విషయం. ముఖ్యంగా భవిష్యత్తు గురించి అయితే' అని నీల్స్ బోర్ (ఇరవయో శతాబ్ది వైజ్ఞానిక విప్లవకారుల్లో అగ్రగణ్యుడు) అన్నారు. ఆయన తాత్విక హాస్యంలో సామాన్య వివేకం పరిపూర్ణంగా ఉన్నది. అయినప్పటికీ భవిష్యత్తు అనే

# దేవుడి భూమి కబ్జా

### అర్చకుడే లీగల్ అడ్వైజర్ అవతారమెత్తి

### టీడీపీ నేతలకు, ఎమ్మార్వోకి సహకారం.

మొదటిపేజీ తరువాయి

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 27 రమేష్.**

దేవాలయాలు ధర్మాన్ని కాపాడాలి, దేవుడి సొత్తును రక్షించాలి. కానీ పూజ చేయాల్సిన అర్చకుడే కబ్జాదారులకు లీగల్ అడ్వైజర్గా మారి, రెవెన్యూ కాపాడాల్సిన ఎమ్మార్వోనే దొంగ పేపర్లు సృష్టిస్తే ఇక దేవుడి మాన్యం ఎవరికి దక్కుతుంది.ద్వారకాతిరుమల మండలం లక్ష్మీపురం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంతాన వేణుగోపాల జగన్నాథ ఆలయానికి చెందిన కోట్ల రూపాయల విలువైన 1.892 ఎకరాల భూమి సర్వే నంబర్ 38/1 ను తెలుగుదేశం పార్టీ నేతలు పథకం ప్రకారం కబ్జా చేశారు. ఈ దుర్మార్గానికి దేవాలయంలో అర్చకుడిగా పనిచేస్తూ లీగల్ అడ్వైజర్ అవతారం ఎత్తిన వ్యక్తి పూర్తి సహకారం అందించాడు. దేవుడి సేవ పేరుతో జీతం తీసుకునే ఆ అర్చకుడు, లీగల్ అడ్వైజర్గా చలామణి అవుతూ ఎలా కబ్జా చేయాలో, రికార్డులు ఎలా మార్చాలో టీడీపీ నేతలకు పూర్తి స్కెచ్ వేసి ఇచ్చాడు. పంచె కట్టుకుని పూజ చేసేవాడే దేవుడి భూమికి పంగనామాలు పెట్టాడు. స్థానిక
తహసీల్దార్ కూడా ఈ కుట్రలో భాగస్వామి అయ్యాడు. 1997 నుంచి దేవస్థానం ఆధీనంలోఉన్న భూమిని, దేవస్థానానికి కనీసం నోటీసు కూడా
ఇవ్వకుండా కమ్మవారి సేవా సంఘం పేరు మీదకు మార్చేశారు. ఆర్.ఎస్.ఆర్లో అమ్మాజీ కుటుంబ సభ్యుడి పేరు తీసేసి, కొత్త పేరు ఎక్కించిన ఘనత ఎమ్మార్వో దే. సర్వే నంబర్ 38/1 కాస్తా ఎల్.పి.
నంబర్ 108 అయిపోయింది. ఎమ్మెల్యే మన వెనుక ఉన్నాడు, అధికారం మన చేతిలో ఉంది అనే ధీమాతో రూ.3 కోట్ల విలువైన దేవుడి మాన్యాన్ని టీడీపీ నేతలు మింగేశారు. రెవెన్యూ అధికారుల సాయంతో ఆన్లైన్ రికార్డులు తారుమారు చేసి,
భూమిలో చెట్లు నరికి ఆక్రమణ పనులు
మొదలుపెట్టారు. దేవుడి సొమ్ము తినే అర్చకుడిని లీగల్ అడ్వైజర్గా ఎందుకు కొనసాగిస్తున్నారు.1967 డాక్యుమెంట్ నిజమైతే 1997 వరకు దేవస్థానాన్నే ఎందుకు సాగు చేయనిచ్చారు. అర్చక–లీగల్ అడ్వైజర్ సహకారం లేకుండా ఎమ్మార్వో ఒక్కడే రికార్డులు మార్చగలడా. ఇది ముమ్మాటికీ కుమ్మక్కు కుట్రే. కాబట్టి గ్రామస్తులు భక్తులు కోరుకుంటున్నది ఏమిటంటే, లక్ష్మీపురంలో కబ్జా అయిన 1.892 ఎకరాల దేవుడి భూమిని వెంటనే దేవస్థానానికి స్వాధీనం చేయాలి. ఈ కుట్రలో భాగమైన అర్చకుడు–లీగల్ అడ్వైజర్ను, తహసీల్దార్ ను వెంటనే సస్పెండ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. టీడీపీ నేతల పాత్రపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలి. దేవాలయ భూములు కాపాడుకోవడం మన అందరి బాధ్యత.

## ఇవాళ హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణలో ఏడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, ఖమ్మం, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబాబాద్, మంచిర్యాలు, ములుగు, నల్గొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములతో కూడిన తేలికపాటి వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. గంటకు 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది.

### హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లో ఇవాళ మధ్యాహ్నం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. సాయంత్రం 6 గంటల తర్వాత నగరంలో వర్ష తీవ్రత పెరిగి రాత్రి సమయంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## రాజధానిలో రౌడీయిజం చేసే యత్నం

మొదటిపేజీ తరువాయి

మరలా ఇప్పుడు మావిగాన్ అంటూ ఏ ముఖం పెట్టుకొని రాజధానిలో పర్యటిస్తారని ప్రశ్నించారు. అమరావతి పూర్తయితే తమకి మనుగడ కూడా ఉండదని వైసీపీ ఈ డ్రామాలు చేస్తోందని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ అమరావతి రైతులపై రౌడీ మూకలతో చేసిన దాడే అని అన్నారు. జరిగిన ఘటనపై అధికారులను అడిగి సమాచారం తెలుసుకున్నట్లు తెలిపారు. అమరావతి రైతులు కడుపు మంటతో ఉన్నారన్నారు. అమరావతి రైతులకు అండగా ఉన్నందుకు గతంలో చంద్రబాబుపై భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ దాడులు చేశారని.. కానీ మేము అలాంటి వాటిని ప్రోత్సహించడం లేదని అనిత అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటుందని.. విచారణ కూడా చేస్తామన్నారు. వైసీపీ నేతలను అడ్డుకుంది అమరావతి రైతులేనని.. టీడీపీ కార్యకర్తలు కాదని స్పష్టం చేశారు. ఆనాడు టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన రౌడీలు, గూండాలు నేడు రాజధాని రైతులపై దాడికి వచ్చారన్నారు. వారందరి విజువల్స్ కూడా ఉన్నాయని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

### 'ఇంట్లో చెప్పడం కంటే

# చంపేయడమే ఈజీ':

మొదటిపేజీ తరువాయి

పుణె: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పుణె యువ రియల్టర్ కేతన్ అగర్వాల్ (26) హత్య కేసు విచారణ రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ కేసులో మరో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. కేతన్‌ను పెళ్లి చేసుకోవడం ఇష్టంలేక సియా గోయల్ తన ప్రియుడు చేతన్‌తో కలిసి ఈ దారుణానికి పథకం రచించినట్లు తెలుస్తోంది. ఇంట్లో కుటుంబ సభ్యులకు ఈ విషయం చెప్పి, వారిని బాధపెట్టి వివాహం రద్దు చేసుకోవడం కంటే కేతన్‌ను చంపేయడమే సులభమని తాను భావించినట్లు విచారణలో సియా అంగీకరించినట్లు సమాచారం. పుణె రూరల్ పోలీసు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు ఈ విషయాన్ని పేర్కొన్నాయి.

మరోవైపు, ఈ కేసు విచారణకు పుణె, లోనావాలా పోలీసులు ఆరు బృందాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సియా గోయల్ తల్లిదండ్రులను లోనావాలా సిటీ పోలీస్ స్టేషన్‌లో విచారణ చేయగా.. ఆమె సోదరుడు సాహిల్‌ను పోలీసులు రెండోసారి విచారిస్తున్నారు. నిన్న దాదాపు 10 గంటల పాటు జరిగిన విచారణలో సియా సోదరుడు సాహిల్ పోలీసులకు కీలక విషయాలను వెల్లడించాడు. చేతన్ చౌదరి తనకు తెలుసని, తన సోదరి అతడిని ఓ క్రికెట్ మ్యాచ్‌లో పరిచయం చేసిందని పోలీసులకు తెలిపాడు.

**2 వేల కాల్స్.. 238 గంటల సంభాషణ!**

అలాగే, గతేడాది ఓ కామన్ ఫ్రెండ్ నిర్వహించిన దీపావళి పార్టీలో కలిశాక వారిద్దరి మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగిందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. చేతన్, సియాల కాల్ రికార్డులను పరిశీలించగా.. జనవరి నుంచి వీరిద్దరూ 2వేల సార్లు దాదాపు 238గంటల పాటు సంభాషించుకున్నట్లుగా గుర్తించినట్లు సమాచారం. ఈ కేసులో కుట్ర కోణాన్ని రుజువు చేసేందుకు వీలుగా నిందితులు తమ మొబైల్ ఫోన్‌ల నుంచి డిలీట్ చేసిన డేటాను తిరిగి పొందేందుకు పోలీసులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

# పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

మొదటిపేజీ తరువాయి

ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారత పాస్‌పోర్టులు, పౌరసత్వంపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా ఉన్న అసదుద్దీన్‌కు పాస్‌పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన తేడాలు తెలిసి ఉండాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని పేర్కొన్న కిషన్ రెడ్డి.. ప్రజలను తప్పుదారి పట్టించే ముందు అసదుద్దీన్ ఒవైసీ పౌరసత్వ చట్టం1955, పాస్‌పోర్ట్ చట్టం1967లను మరోసారి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. అసదుద్దీన్ వ్యాఖ్యలు చట్టంపై ఆయనకున్న అవగాహన లోపాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నాన్ని సూచిస్తున్నాయని మండిపడ్డారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణను కొందరు తప్పుగా చిత్రీకరిస్తున్నారని కిషన్ రెడ్డి
స్పష్టం చేశారు. విదేశాంగ శాఖ వివరణ ప్రకారం భారత పాస్‌పోర్టు విలువలేనిదని అర్థం కాదని, పాస్‌పోర్టు ఒక్కటే భారత పౌరసత్వానికి తుది, ఖచ్చితమైన ఆధారం కాదని మాత్రమే ప్రభుత్వం పేర్కొందని ఆయన వివరించారు. భారత పౌరసత్వం అనేది ఎల్లప్పుడూ భారత రాజ్యాంగం , పౌరసత్వ చట్టం1955 ప్రకారమే నిర్ణయించబడుతుందని స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ చట్టం1967 ప్రకారం పాస్‌పోర్టు అనేది ప్రధానంగా విదేశీ ప్రయాణాల కోసం ఉపయోగించే ఒక పత్రం (÷ుసజీలI ఆనీఇబీపIనిబి) మాత్రమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఆ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం.. ప్రజాహితం దృష్ట్యా భారత పౌరుడు కాని వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్టు లేదా ట్రావెల్ డాక్యుమెంట్‌ను జారీ చేసే ప్రత్యేక అధికారాన్ని కలిగి ఉంటుందని గుర్తుచేశారు. గతంలో కూడా ఇటువంటి ప్రత్యేక సందర్భాలు ఉన్నాయని, అందువల్ల పాస్‌పోర్టును మాత్రమే పౌరసత్వానికి తుది ప్రాతిపదికగా పరిగణించలేమని చెప్పారు. ఇది ఇప్పటికప్పుడు తెచ్చిన కొత్త నిబంధన కాదని, 1967లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా అమల్లో ఉన్న చట్టపరమైన అంశాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వంపై నెట్టడం అవగాహన లోపమో, లేదా వాస్తవాలను దాచిపెట్టే కుట్రో అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసత్వ చట్టం1955 ప్రకారం ఒక వ్యక్తికి భారత పౌరసత్వం అనేది జననం, వంశపారంపర్యం, నమోదు లేదా నేచురలైజేషన్ పక్రియల ద్వారా మాత్రమే లభిస్తుందని కిషన్ రెడ్డి వివరించారు. గతంలో 2013లో బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. పాస్‌పోర్టు, జనన ధృవీకరణ పత్రం వంటి పత్రాలు మాత్రమే పౌరసత్వాన్ని నిరూపించడానికి పూర్తిగా సరిపోవని న్యాయస్థానం స్పష్టం చేసిందని, దేశంలోని ఇతర హైకోర్టులు కూడా ఇదే సూత్రాన్ని అనుసరించాయని గుర్తుచేశారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎలాంటి కొత్త విధానాన్ని లేదా నిబంధనను ప్రకటించలేదని, దేశ చట్టాలు, న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేసిన పాత అంశాన్నే మరోసారి పునరుద్ఘాటించిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నారు ?

ఇటీవల కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చీకటి ఒప్పందాలు ఏంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో మూడు రాష్ట్రాల సీఎంలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురే కూర్చుని ఏం ఒప్పందాలు చేసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఏపీలో గుండ్రేవుల ప్రాజెక్టులు కడతామంటుంటే మన ముఖ్యమంత్రి చారిత్రక ఒప్పందం అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులకు నీళ్లు ఇవ్వబోమని ట్రిబ్యునల్ చెప్తే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాన్ని రానీయకుండా అడ్డుకున్నామని, కానీ ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి తన శిష్యుడైన తెలంగాణలో సీఎం అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును ముందుకు తెచ్చారని ఆరోపించారు. ఆర్‌డీఎస్ కు పక్కా నీటి కేటాయింపులపై ఏమైనా స్పష్టమైన హామీ వచ్చిందా అని ప్రశ్నిస్తూ, రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన లేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కాంప్రమైజ్ అయినా బీఆర్ఎస్ అస్సలు ఒప్పుకోదని స్పష్టం
చేశారు. గత అరవై ఏళ్లలో కాంగ్రెస్ ఏడాదికి సగటున 4 టీఎంసీల చొప్పున అనుమతులు తెస్తే, బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున పర్మిషన్లు తెచ్చామని గుర్తుచేశారు. మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నామని, ఇంకా 138 టీఎంసీల అనుమతులు రావాల్సి ఉందని వివరించారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా 'బనకచర్ల' ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయిందని, ఆ నిద్రను తట్టిలేపింది బీఆర్ఎస్సేనని చెప్పారు.

# వెలిగొండ పూర్తి చేస్తాం: సీఎం చంద్రబాబు

**తాగు, సాగునీరు**

ప్రాజెక్టు కోసం త్యాగాలు చేసిన రైతులు, నిర్వాసితుల జీవితాలు మెరుగ్గా ఉంటాయని సీఎం పేర్కొన్నారు. కలనూతల, సుంకేశుల, చింతలముడిపి, బుడుంచెర్ల సహా పలు గ్రామాల నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ నిధులు ఇస్తున్నామని, కొత్తగా నిర్మించబోయే కలెక్టరేట్ పక్కన వీరికి పునరావాసం కల్పిస్తూ మౌలిక సదుపాయాలు పూర్తి చేశామని తెలిపారు. నిర్వాసితుల త్యాగం వల్ల 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 శ్రీఖనెష్ట్రం మందికి తాగునీరు లభిస్తుందని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్–1 ద్వారా ఈ సీజన్ లోనే నీళ్లను అందిస్తామని స్పష్టం చేశారు.

**నదుల అనుసంధానం**

మార్కాపురం పరిధిలో హార్టికల్చర్ పంటలు వేయాలని, అగ్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా రైతులకు ఆదాయం పెంచి యువతకు ఉపాధి కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రామాయపట్నం పోర్టు సమీపంలో ఉండడం వల్ల ఎగుమతులకు అనుకూలంగా ఉంటుందని, ఈ ప్రాంతానికి కనెక్టివిటీ పెంచుతామని చెప్పారు. మంత్రి నిమ్మల రామానాయుడు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు పట్టుదలతో పని చేస్తున్నారని అభినందించారు. పోలవరం పూర్తి అయితే గోదావరి, కృష్ణా, పెన్నా సహా ప్రధాన నదుల అనుసంధానం జరుగుతుందని వివరించారు.

**గత పాలన వైఫల్యాలు**

గత పాలకుల నిర్వాకం వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడిందని, పరిశ్రమలను తరిమేసి అప్పుల భారాన్ని పెంచారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం వెలిగొండ పనులు పూర్తి చేసి ఉంటే నీళ్లు ఎప్పుడో వచ్చేవి కానీ వారు నిర్వాసితులను మోసం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వం వెలిగొండకు కేవలం రూ.980 కోట్లు ఖర్చు పెడితే, కూటమి ప్రభుత్వం నిర్వాసితులకే రూ.900 కోట్లు ఖర్చు పెడుతూ, నిర్మాణానికి రూ.3 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇరుక్కుపోయిన టన్నెల్ బోరింగ్ యంత్రాన్ని కూడా తీయలేదని చెప్పారు.

**ప్రజా ప్రభుత్వం**

వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో 7,225 మంది నిర్వాసితులు ఉంటే గత ప్రభుత్వం కేవలం 96 మందికి మాత్రమే పునరావాసం ఇచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితులు గోడు వెళ్లబోసుకోవాలని వస్తే కేసులు పెట్టించారని, కానీ తమది ప్రజా ప్రభుత్వమని, ఏ ఒక్కరూ నష్టపోకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వదిలి పెట్టిన రూ.140 కోట్ల పెండింగ్ బిల్లులను కూడా తామే చెల్లించామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ దెబ్బతినేలా చేశారని, రాజధాని అమరావతిని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

**అభివృద్ధికి సహకారం**

ప్రజలు కులం, మతం, ప్రాంతం వంటి ప్రలోభాలకు గురికాకుండా మంచి, చెడు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. మార్కాపురాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తమదని, ఇందుకు ప్రజలు కూడా ఎన్డీఏ కూటమికి సహకరించాలని కోరారు. ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంతో పాటు... అభివృద్ధి కూడా ముఖ్యమే

మొదటిపేజీ తరువాయి

ఒక్క సంక్షేమ పథకాలే కాదు..అభివృద్ధి కూడా ముఖ్యమన్నది జనసేన విదానమని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల విషయంలో జనసేన పార్టీకి ఎలాంటి వ్యతిరేకత లేదని అన్నారు. నిజంగా నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం, ఉచిత పథకాలు అవసరమేనని ఆయన పేర్కొన్నారు. అయితే సంక్షేమం పేరుతో మాత్రమే ప్రభుత్వాన్ని నడపడం సాధ్యం కాదని, ప్రజలు అభివృద్ధిని కూడా కోరుకుంటారని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసేన నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్ల అభివృద్ధి కూడా చాలా ముఖ్యమని అన్నారు. దీనిపై గ్రామస్థాయిలోనే చర్చ సాగాలని పార్టీ నేతలకు పవన్ సూచించారు. కేవలం బటన్ నొక్కి నగదు బదిలీలు చేస్తే ప్రజలు ఎప్పటికీ ఓట్లు వేస్తారనే భావన సరికాదని అన్నారు... అలాంటి రాజకీయాలకు నిలువెత్తు ఉదాహరణ గత ప్రభుత్వం అని, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా సమానంగా ఉండాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ల నిర్మాణం వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పవన్ విమర్శించారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంతసేపు బటన్ నొక్కి డబ్బులు పంపించామని చెప్పడం కంటే, ప్రజలు ప్రయాణించే రోడ్లు ఎవరు వేశారు? దశాబ్దాలుగా నిర్మించని రహదారులు ఇప్పుడు ఎలా నిర్మితమయ్యాయి? అనే విషయాలను కూడా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు.. ప్రజలకు సంక్షేమం ఎంత అవసరమో, నాణ్యమైన రహదారులు, ఆసుపత్రులు, ఇతర మౌలిక వసతులు కూడా అంతే అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు తమ బాధ్యతగా అభివృద్ధిపై దృష్టి పెట్టకపోతే, ఎన్ని ఉచిత పథకాలు అమలు చేసినా ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందరని పేర్కొన్నారు. వైకాపా నేతలు ఎప్పుడూ విధానాలపై మాట్లాడరని.. తిట్ల దండకం అందుకుంటారని జనసేన అధినేత, అన్నారు. గతంలో కాకినాడకు చెందిన వైకాపా నేత ఎంత దారుణంగా దూషించారో అంతా చూశారన్నారు. 11 సీట్లు వచ్చిన తర్వాత కూడా వైకాపా నేతలు ఏమాత్రం తగ్గకుండా మాట్లాడుతున్నారని అన్నారు. జనసేన నేత పంతం నానాజీ మాట్లాడిన మాటలు తాను విన్నానన్న పవన్.. అలాంటి వాటిని ప్రోత్సహించనని చెప్పారు. కుల రాజకీయాలను ఎప్పటికీ ప్రోత్సహించనని, దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల పేరిట వేర్వేరు హాస్టళ్లు ఉండకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. పిల్లలందరికీ ఒకటే హాస్టల్ ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కులాలతో రాజకీయాలు చేయను, చేయబోనని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన వారి వివరాలు ఎప్పటికప్పుడు సేకరిస్తా. సమాచారాన్ని పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత. కమిటీల ఎంపికపై కొందరు విమర్శలు చేస్తున్నారు.. అది సరికాదు. ఎన్ని ఏళ్లుగా కష్టపడుతున్నారనే దాన్ని బేరీజు వేసుకున్నాం. కమిటలో ఉన్న వారికి విధివిధానాలు అందిస్తాం. సేకరించిన సమాచారాన్ని నా దృష్టికి తేవాలి. ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారిని గుర్తించాలని పవన్ సూచించారు. గాదె సాయికృష్ణ వివాదంపై పవన్ కల్యాణ్ స్పందించారు. కృష్ణలంకలో ఒక గొడవ జరిగితే క్రిమినల్‌కు కులాన్ని ఎలా అంటగడుతున్నారని ప్రశ్నించారు. తప్పు ఎవరు చేసినా.. ఏ కులం వారు చేసినా.. తప్పే కదా అని నిలదీశారు. కాపు అయితే ఒప్పు.. ఇంకొకరు అయితే తప్పు అవుతుందా అని ప్రశ్నించారు. తనకు పేపర్లు, ఛానళ్లు లేవని.. జనసైనికులే తన మీడియా అని వ్యాఖ్యానించారు. ఇలాంటి అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాలను సమానంగా చూడటమే సామాజిక న్యాయమని తెలిపారు. కుల రాజకీయం పొలిటికల్ విక్టరీ అవుతుందేమో గానీ.. సామాజిక విక్టరీ కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అధికారం ఎప్పుడూ జగన్ అండ్ కో చేతిలోనే ఉండాలా అని ప్రశ్నించారు. వైసీపీ వాళ్లను చూడాలి.. ప్రతి అంశంలోనూ కులాన్ని, మతాన్ని కూడా వాడతారని ఎద్దేవా చేశారు. వైసీపీలో పనిచేసిన నాయకులు మన వేదిక మీద ఉన్నారని ప్రస్తావించారు. వీరు దిగజారి మాట్లాడిన దాఖలాలు ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు. వైసీపీలో ఇతర నేతలు నోరు తెరిస్తే అసభ్య వ్యాఖ్యలే చేస్తారని.. వ్యక్తిత్వ హననాలు చేస్తారని చెప్పుకొచ్చారు. బాలినేని శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ మనిషి.. ఆయన విలువలతో మాట్లాడారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 18వేల మంది సాధక్‌లను కలవాలనేది తన భావన అని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. ప్రతి ఊరిలో బాధ్యతలు అప్పగించిన నాయకుడు.. అక్కడ 2వేల మంది ప్రజలకు తెలిసి ఉండాలని తెలిపారు. ఎమ్మెల్సీ నాగబాబును అరకుకు పంపించామని.. ఆయన జనాలతో మాట్లాడతారని.. ప్రకృతిని సంరక్షిస్తారని అన్నారు. పల్నాడుకు బాలినేని శ్రీనివాసరెడ్డి కరెక్టు అని భావించి.. ఆ బాధ్యత అప్పగించామని చెప్పారు. కాకినాడను తట్టుకోవాలంటే.. సామినేని ఉదయభాను కరెక్టు అని భావించామని తెలిపారు. మంత్రి కందుల దుర్గేశ్‌ని అమలాపురం పంపితే బంధువులు ఎక్కువ అని అన్నారని చెప్పారు. మొహమాటానికెళ్లి.. ఎవరినైనా పెట్టాల్సి వస్తుందేమేనని ఆయన అన్నారని చెప్పారు. కానీ ఈ

# 1/70 చట్టం జోలికి వస్తే కబడ్దార్.. నాన్ ట్రైబల్స్ కుట్రలను తిప్పి కొడతాం: ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉమ్మడి రాష్ట్రనేతల హెచ్చరిక

**జన సముద్రం న్యూస్ జూన్ 27 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

సుప్రీంకోర్టులో 1/70 చట్టాన్ని సవరించాలంటూ, ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను పూర్తిగా కాలరాసే విధంగా గిరిజనేతరులు పన్నుతున్న కుట్రలను ఆదివాసి సమాజం ఐక్యంగా తిప్పికొడుతుందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ పాలకులను, నాన్ ట్రైబల్స్‌ను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) ముఖ్య కార్యకర్తల అత్యవసర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు జీవనరేఖ, గుండెకాయ లాంటి 1/70 చట్టం జోలికి వస్తే సహించేది లేదని, ఎవరైనా చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే 'కబడ్దార్' అంటూ ఉరుము శబ్దంతో హెచ్చరించారు. సుమారు 1700 మంది నాన్ ట్రైబల్స్ వలసవచ్చి సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ వెనుక పాలకుల ఓటు బ్యాంకు రాజకీయాలు, ఏజెన్సీలోని అపారమైన ఖనిజ సంపదను, భూములను మల్టీ నేషనల్ కంపెనీలకు దారాదత్తం చేసే పెద్ద కుట్ర దాగి ఉందన్నారు.

గతంలో ఐదవ, ఆరవ షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన 'జీవో నెంబర్ 3' విషయంలో తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల తీవ్ర నిర్లక్ష్య వైఖరి, గిరిజన ప్రజాప్రతినిధుల చేతకానితనం వల్లే సుప్రీంకోర్టులో ఆ జీవో కొట్టివేయబడిందని ఆయన




మండిపడ్డారు. ఇప్పుడు అదే పంథాలో ఆదివాసీల ఉనికిని దెబ్బతీసేందుకు 1/70 చట్టాన్ని కూడా రద్దు చేయించడానికి ఉమ్మడి కుతంత్రాలు సాగుతున్నాయని ఆరోపించారు. చట్ట సవరణల పేరుతో అడుగుపెట్టడం అంటే ఆదివాసులను నిలువునా పూడ్చిపెట్టడమేనని, ఒకవేళ ఈ చట్టం రద్దయితే పాలకులకు, గిరిజనేతరులకు ఏజెన్సీలోని ఖనిజ సంపదను, భూములను పూర్తిగా దోచుకునే చట్టబద్ధమైన హక్కు దొరుకుతుందని హెచ్చరించారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖనిజ వనరులను మల్టీ నేషనల్ కంపెనీలకు అప్పజెప్పి అడవులను విచ్చలవిడిగా నాశనం చేస్తున్నారని, భూములు అమ్ముకోవడానికి మరియు కొనుగోలు చేయడానికి వెసులుబాటు కల్పించాలనే దురాశతోనే గిరిజనేతరులు ఆదివాసుల హక్కులపై దాడికి దిగారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణమే స్పందించి, సుప్రీంకోర్టులో గిరిజనేతరులు వేసిన పిటిషన్‌పై అత్యంత బలమైన కౌంటర్ దాఖలు చేసి ఆ కేసును కొట్టివేయించేలా మరియు ఆ పిటిషన్లను తొలగించేలా తక్షణ లీగల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వివిధ రాజకీయ పార్టీలలో పదవుల్లో కొనసాగుతున్న గిరిజన ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా ఆయా పార్టీలకు ఊడిగం చేయడం మానేసి, తమ జాతి రక్షణ కోసం ప్రభుత్వాలపై తీవ్ర ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఆదివాసీలు తమ ఐక్యతను చాటాల్సిన క్లిష్ట సమయం ఆసన్నమైందని, ఇప్పుడు కూడా "నా రాజకీయ పార్టీ, నా నాయకుడు" అంటూ స్వార్థంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా విడిపోతే భవిష్యత్తులో ఆదివాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. "మేలుకో ఆదివాసి మేలుకో – ఏజెన్సీ కాపాడుకో.. నీ చట్టాలను కాపాడుకో" అనే నినాదంతో ఆదివాసి సమాజం అంతా ఏకం కావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ అత్యవసర కీలక కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులు కొరస వెంకటేశ్వర్లు, ఏటిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయబాబు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోయం కామరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈసాల సురేష్, రాష్ట్ర కార్యదర్శి సంప విష్ణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్షిక సతీష్, కుర్సం రవి, తుర్స కృష్ణబాబు, తాటి రాంబాబు, మరియు మీడియం అర్జున్ తదితర ప్రముఖ ఆదివాసి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ చట్టాల రక్షణ కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

భద్రాచలంలో 1/70 అమలులో ఉన్నప్పటికీ ప్లం4 భవనాల కు అనుమతి ఎలా వస్తోందో అధికారులు తెలియజేయాలని ఆదివాసీ నేతలు కోరారు.

# మంచినీటి ఎద్దడికి చెక్.. గిరిజన కాలనీల్లో రెండు చేతిపంపులకు బోర్లు

**•గ్రామపంచాయతీ -- గ్రేస్ సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, శనివారం, జూన్ 27:-**

గ్రామంలో మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ, గ్రేస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిజన కాలనీల్లో రెండు చేతిపంపుల ఏర్పాటుకు బోర్లు తవ్వించారు. ఎరుకల కాలనీ, లంబాడీ కాలనీల్లో చేతిపంపుల ఏర్పాటుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే గ్రామపంచాయతీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలోని ప్రతి కాలనీకి అవసరమైన తాగునీటి వసతులు కల్పించేందుకు నిరంతరం చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సేవా సంస్థలు భాగస్వాములు కావడం



అభినందనీయమన్నారు. గ్రేస్ సేవా సంస్థ నిర్వాహకుడు ఎర్నెస్ట్ పాల్ మాట్లాడుతూ, గ్రామాల్లో మంచినీటి సమస్యను తగ్గించేందుకు సంస్థ తరఫున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన చోట తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా గ్రామాభివృద్ధికి తోడ్పాటును కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాము, నరేష్, పాస్టర్ ఎర్నెస్ట్ పాల్, గ్రామ పెద్దలు గుగులోతు నాగేశ్వరరావు, బానోత్ రాజు నాయక్ , వార్డు సభ్యులు జరుపుల లావణ్య, తాళ్లూరి జ్యోతి, జరుపుల శివకృష్ణ, భూక్య శ్రీను, గుగులోతు స్వామి, బాదావత్తు గంగు, బోడ యోగి శ్రీనివాస్, భూఖ్య బాలు మరియు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ మరియు నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో భద్రాచలం కరకట్ట పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.





**•వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల ఆదేశాలు.**

**జన సముద్రం న్యూస్ జూన్ 27 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

గోదావరి వరద 70 అడుగులకు పైగా వరద వచ్చిన భద్రాచలం పట్టణంలోకి వరద నీరు రాకుండా కరకట్ట విస్తరణ పనులు ఇరిగేషన్ మరియు నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.

శనివారం నాడు భద్రాచలంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న కరకట్ట పనులను ప్రత్యక్షంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1986వ సంవత్సరంలో భద్రాచలంలో ఉన్న గోదావరి జలప్రళయాన్ని పరిగణలోకి తీసుకొని నూతనంగా కరకట్ట నిర్మాణం చేపట్టామని, ఉమ్మడి రాష్ట్రంలో భద్రాచలం వద్ద గోదావరి కరకట్ట నిర్మాణం చేపట్టడం వలన భద్రాచలం పట్టణం మరియు పరివాహక ప్రాంతాలను గోదావరి వరద తాకిడికి గురికాకుండా చాలా వరకు నియంత్రించగలిగామ ని ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గోదావరి కరకట్ట విస్తరణకు 38 కోట్లు శాంక్షన్ చేయగా విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. భద్రాచలం పట్టణానికి కరకట్ట శ్రీరామరక్షగా నిలిచిందని అన్నారు.

నూతనంగా నిర్మించే కరకట్ట పైనుంచి క్రాసింగ్ అయ్యే జాతీయ రహదారి బ్రిడ్జి డిజైన్ జాప్యం వల్ల కరకట్ట నిర్మాణం పనులు కొంత ఆలస్యమైందని అన్నారు.

కరకట్ట నిర్మాణం పనులకు ఎటువంటి ఆటంకాలు సందేహాలు లేనందున నీటిపారుదల శాఖ అధికారులు, జాతీయ రహదారుల శాఖ ఇంజనీర్లతో కలిసి నిర్మాణ పనుల పురోగతి పనులను పరస్పర సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సూచించారు.

గోదావరి వరదల సమయంలో భద్రాచలం పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించే విధంగా కరకట్ట నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, నీటిపారుదల శాఖ అధికారులు, జాతీయ రహదారుల శాఖ ఇంజనీర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చల్మెడ సొంత గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్‌గా గెలవడమే నేను చేసిన పాపమా

**•నా ఎదుగుదలను ఓర్వలేకే మాజీ ఎంపీపీ చంద్రయ్య కుట్రలు**

**•కుంభకోణంలో తప్పు నిరూపిస్తే సర్పంచ్ పదవికి రాజీనామాకు సిద్ధం**

**•నిజాయితీ ఉంటే మల్కపేట ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం చంద్రయ్యకు దేవరాజు సవాల్**

**•బీఆర్ఎస్ నేతలు లీక్ చేసిన వీడియో అసలు నిజాలు వెల్లడించిన కాంగ్రెస్ సర్పంచ్**

**•సాక్ష్యాధారాలు ఉండాలనే ఉద్దేశంతో తానే స్వయంగా వీడియో తీయించా**

**•ధాన్యం అక్రమ రవాణాతో నాకు ఎలాంటి సంబంధం లేదు**

**•రాజకీయ దురుద్దేశంతోనే నాపై బురదజల్లుతున్నారు**

**•వేములవాడ మీడియా సమావేశంలో మల్కపేట సర్పంచ్ బోయిని దేవరాజు కీలక వ్యాఖ్యలు**

**జనసముద్రం న్యూస్ రాజన్న**



**సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జూన్ 27**

కోనరావుపేట మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది ధాన్యం అక్రమ రవాణా వ్యవహారం అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర సవాల్ ప్రతిసవాళ్లకు దారితీసింది రాజకీయ దురుద్దేశంతో ఒక యువకుడిగా తాను ప్రజల్లో ఎదుగుతుండటాన్ని ఓర్వలేకనే బీఆర్ఎస్ నేత మాజీ ఎంపీపీ చంద్రయ్య తనపై కుట్రలు పన్నుతూ అసత్య ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కోనరావుపేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్కపేట గ్రామ సర్పంచ్ బోయిని దేవరాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు చెలిమడ లక్ష్మీనరసింహారావు సొంత గ్రామంలో తాను కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా గెలుపొందడాన్ని జీర్ణించుకోలేకనే స్థానిక బీఆర్ఎస్ నాయకులు తనను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శులు షేక్ ఫిరోజ్ పాషా చేపూరి గంగాధర్ ప్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య మరియు పలు గ్రామాల కాంగ్రెస్ సర్పంచులతో కలిసి ఆయన శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు

మల్కపేట గ్రామం నుంచి సుమారు 89 బస్తాల లోడుతో వెళ్తున్న ఒక లారీని పోలీసులు పట్టుకుని సీజ్ చేసేందుకు ప్రయత్నించిన క్రమంలో గ్రామానికి చెందిన బుట్టం ప్రభాకర్ అనే వ్యక్తి తనకు ఫోన్ చేసి సర్పంచ్ హోదాలో అక్కడికి రావాలని కోరడంతోనే తాను సాయంత్రం 6: 24 నిముషాలకు ఘటనా స్థలానికి వెళ్లినట్లు దేవరాజు స్పష్టం చేశారు ఒక ప్రజా ప్రతినిధిగా బాధితుడి తరఫున పోలీసులతో మాట్లాడటం మినహా తాను చేసిన తప్పేమీ లేదన్నారు అక్కడ ఏం జరుగుతుందో సాక్ష్యాధారాలు ఉండాలనే ఉద్దేశంతో తానే స్వయంగా వీడియో తీయించానని ఆ వీడియో ఫుటేజీని బయటపెట్టింది కూడా తానేనని వివరించారు నిజాలు ఇలా ఉంటే బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో ప్రెస్‌మీట్లలో తనపై కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు ప్రస్తుతం దొంగతనం కేసులో జైలుకు వెళ్లిన జంగిటి శ్రీనివాస్ అనే వ్యక్తితో తనకు ఎలాంటి వ్యాపారాలు గానీ రూపాయి డబ్బుల లావాదేవీలు గానీ లేవని ఖరాఖండిగా చెప్పారు చట్టం దృష్టిలో అందరూ సమానులేనని ఎవరు తప్పు చేసినా శిక్ష అనుభవించాల్సిందేననే ఉద్దేశంతోనే దొంగతనానికి పాల్పడిన సదరు వ్యక్తిని రిమాండ్‌కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు

రాజకీయంగా తనను తొక్కేయడానికి బీఆర్ఎస్ నాయకులు ఎంతటి నీచానికైనా ఒడిగడుతున్నారని జైలుకు వెళ్లిన వ్యక్తి తల్లి వద్దకు వెళ్లి పది లక్షల రూపాయల ఆశ చూపిస్తూ తనపై తప్పుడు ఆరోపణలు చేయాలని ప్రలోభపెడుతూ కుట్రలు పన్నుతున్నారని దేవరాజు ఆరోపించారు ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష నేతలకు బహిరంగ సవాల్ విసిరారు మల్కపేట గ్రామ సర్పంచ్‌గా తన ఊర్లో తాను ఏ చిన్న తప్పు చేసినట్లు నిరూపించినా ఏ శిక్షకైనా అర్హుడినేనని తన పదవికి రాజీనామా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు తనకు అంతటి నిజాయితీ ఉంటే మాజీ ఎంపీపీ చంద్రయ్య మల్కపేట గ్రామానికి వచ్చి ప్రజా క్షేత్రంలో నిలబడి మాట్లాడాలని డిమాండ్ చేశారు ఈ వ్యవహారంలో ఒక సంచలన ఆడియో కాల్ రికార్డు కూడా వెలుగుచూడటంతో జిల్లా వ్యాప్తంగా ఈ ఉదంతం తీవ్ర సంచలనంగా మారింది బీఆర్ఎస్ నాయకులు ఆడుతున్న ఈ రాజకీయ నాటకాలను కుట్రలను ప్రజలంతా గమనిస్తున్నారని వాస్తవాలను గ్రహించాలని మల్కపేట సర్పంచ్ బోయిని దేవరాజు కోరారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కండ్లే శ్రవణ్ కుమార్**

జూన్ 27 ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రంలోని సిపిఎం ప్రతిని ధబృందం జన్నారం ప్రభుత్వ ఐటిఐ జన్నారంకు కార్య నిర్వహక బిల్డింగ్ ఏర్పాటు చేయాలి ఐదు పర్మినెంట్ వర్క్ షాప్స్ 6 క్లాసు రూములు గల భవనాన్ని ఏర్పాటుచేయాలివిద్యార్థినివిద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

త్రాగునీరు, మరుగుదొడ్లు మూత్రశాలనువిద్యార్థినీ విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాలి ఐటిఐ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి అని సిపిఎం ప్రతినిధి బృందం జన్నారం బాలుర పాఠశాలను మరియు ప్రభుత్వ ఐటిఐ ని సర్వే చేయడం జరిగింది ప్రభుత్వ ఐటిఐ కి సొంత కార్యనిర్వాహక భవనము కానీ వర్క్ షాపులు కానీ క్లాస్ రూముల భవనాలు కానీ లేవు బాలుర హైస్కూల్లోనే మూడు నాలుగు రూముల్లో ఐటిఐ కొనసాగుతుంది ఈ ఐటిఐ లో 220 మంది అబ్బాయిలు 40 మంది అమ్మాయిలు ఉన్నారు వీరికి నైపుణ్యత కలిగిన శిక్షణలు ఇస్తున్నారు ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నది



ప్రభుత్వ అధికారులు ప్రభుత్వము వారు ప్రభుత్వ ఐటిఐ కి సొంత భవనము వర్క్ షాపు మంచి క్లాస్ రూములు ఆటస్థలంతో అన్ని వసతులు కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది దూర ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా ఏర్పాటు చేయాలి

ప్రభుత్వ బాలుర పాఠశాల భవనం 45 సంవత్సరముల క్రితం నిర్మించినది. కొన్ని గదులలో పెచ్చులు ఊడుతున్నవి మరమ్మత్తులు చేయించాలి సిపిఎం పార్టీ సర్వే సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామ్రేడ్ కనికరపు అశోక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కొండగుర్ల లింగన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ అంబటి లక్ష్మణ్ సిఐటియు మండల కార్యదర్శి కామ్రేడ్ కూకటి కారు బుచ్చయ్య పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మగ్గిడి జయ పార్టీ మండల నాయకులు స్కూల్ హెడ్మాస్టర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పకడ్బందీగా అమలు

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27, 2026:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 37, 51, 40 డివిజన్ లలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను మండల తహసిల్దార్ రఫతుల్లా, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో



భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బి ఎల్ ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బి ఎల్ ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దప్పు కళాకారులకు పెండ్యాల ఎల్లయ్య జ్ఞాపకార్థంగా టీ షర్ట్ల పంపిణీ

**ఎల్కతుర్తి జూన్ 27(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పెండ్యాల లోకేష్ తన తాతగారైన దివంగత పెండ్యాల ఎల్లయ్య జ్ఞాపకార్థంగా గ్రామంలోని దప్పు కళాకారులకు టీ షర్ట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పంజాల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, పెండ్యాల ఎల్లయ్య జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. యువత ఇలాంటి సామాజిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో మరింత




చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా యువత తమ వంతు బాధ్యతగా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివంగత పెండ్యాల ఎల్లయ్య కుమారుడు పెండ్యాల సుదర్శన్, యువకులు, దప్పు కళాకారులు తదితరులు పాల్గొని పెండ్యాల లోకేష్‌ను అభినందించారు.

# మురిమడుగు గ్రామంలో అటవీ శాఖ భూమిని ఆధీనంలోకి తీసుకున్న అటవీ శాఖ అధికారులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి కానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కండ్లే శ్రావణ్ కుమార్**

జూన్ 27 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని మురిమడుగు గ్రామంలో కొంతమంది అడేవిశాఖ భూమిని ఆక్రమించుకున్నారని అటవీ శాఖ అధికారులకు సమాచారం రావడంతో పై అధికారుల ఆదేశాల మేరకు ఈరోజు ఉన్నతాధికారుల ఇందన్‌పల్లి రేంజ్ పరిధిలోని కలమడుగు బీట్‌లో గల మురిమడుగు



గ్రామాన్ని ఆనుకుని ఉన్న ఆక్రమిత అటవీ భూమిని అటవీ శాఖ అధికారులు తిరిగి స్వాధీనం (రిట్రీవ్) చేసుకున్నారు స్వాధీనం చేసుకున్న భూమికి చుట్టూ ట్రెంచ్ తవ్వించి అటవీ శాఖ ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సుమారు రూ. 1.5 కోట్ల విలువైన అటవీ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు ఇందన్‌పల్లి ఎఫ్ఆర్ఓ తెలిపారు

అటవీ భూములను ఆక్రమించిన వారి నుండి వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఉన్నతాధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని అటవీ భూముల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన తెలిపారు అటవీ భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని కూడా పేర్కొన్నారు ఇందులో వికాస్ ఎఫ్ఆర్ఓ జన్నారం ఇందన్ పల్లి జన్నారం తాళ్లపేట రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలి,

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27, 2026:**




అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, యు ఆర్ ఎస్ టి జి ఆర్ ఐ ఈ, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రతి పాఠశాల నుంచి అడ్మిషన్లను నమోదు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ హాజరు100 శాతం నమోదు ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలలో వసతులు పెరిగినందున విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి పాఠశాలలో నమోదు సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. పాఠశాలలలో నమోదైన ప్రతి విద్యార్థికి అపార్ జనరేట్ చేయాలని, ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించామని, త్వరలోనే 2 జతల యూనిఫామ్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. మండల విద్యాధికారులు ప్రైవేటు పాఠశాలను తనిఖీ చేయాలని, జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలు 4 పున: ప్రారంభించామని, ప్రీ ప్రైమరీ పాఠశాలలకు త్వరలోనే ఇన్స్ట్రక్టర్లను నియమిస్తామని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో 100 శాతం నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులను యుడైస్ ప్లస్ లో నమోదు చేయాలని, ప్రభుత్వం విద్యారంగంలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొన, ఉన్నత చదువులు అభ్యసించేలా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అదనపు సంచాలకులు లలిత, సెక్టోరియల్ అధికారులు ఎం.భరత్ కుమార్, కె.కృష్ణమూర్తి, జై సత్తయ్య, కె విజయలక్ష్మి, ఏ రాజ్ కుమార్, అన్ని మండలాల విద్యాధికారులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన దివ్యాంగులకు మాత్రమే సదరం ధ్రువపత్రాలు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27, 2026:**




సదరం - యు డి ఐ డి శిబిరాల నిర్వహణలో అర్హత కలిగిన దివ్యంగులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ అన్నారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సదరం శిబిరాల నిర్వహణ, యు డి ఐ డి పోర్టల్ పార్ట్ బి వివరాల నమోదు, అటెండెన్స్ మార్కింగ్, దివ్యాంగుల హాజరు, పోర్టల్ లో వెయిటింగ్ లిస్ట్ ఉన్నవారికి వైద్య శిబిరం అసెస్మెంట్ షెడ్యూల్ కేటాయింపు అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఈ.ఓ. దివ్య దేవ రాజన్, మాట్లాడుతూ ప్రతి నెల నిర్వహించే సదరం- యు డి ఐ డి శిబిరాలను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హత కలిగిన దివ్యాంగులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులు లేకుండా పరిష్కరించాలని, ప్రతినెలా తప్పనిసరిగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతినెల మండలానికి ఒక గ్రామం చొప్పున దివ్యాంగుల గుర్తింపు, సదరం ధ్రువపత్రం లేని వారికి మీ సేవలో నమోదు, లోకో మోటర్, ఈ ఎన్ టి, కంటి శిబిరాల నిర్వహణ, బేరా, సౌండ్ ప్రూఫ్ పరికరాల లభ్యత, వినియోగం అంశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య మాట్లాడుతూ మీ-సేవ ద్వారా సదరం శిబిరం కొరకు అందిన దరఖాస్తులను క్రమ సంఖ్య వారీగా పరిశీలించి అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వైద్య పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నియమ నిబంధనలను అమలు చేస్తున్నామని, వైద్య పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ. శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్యజీవి తూము ప్రకాష్ రావు

- కలకోట రాయన్నపేట గ్రామాల్లో 43 వర్ధంతి సభలు
- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, శనివారం, జూన్ 27:-**



పేద ప్రజల అభ్యున్నతి కోసం , బడుగు బలహీన వర్గాల బ్రతుకు బాగుకోసం , తన సరస్వాన్ని త్యాగం చేసి 43 సంవత్సరాల అవుతున్నా ఇంకా ప్రజలు ప్రకాష్ రావు ను గుర్తుంచుకొని ఆయనను ప్రతి సంవత్సరం గుర్తు చేసుకుంటున్నారంటే ఆయన కన్న ధన్యజీవి మరొకరు ఉండరని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కొనియాడారు. రాయన్నపేట, కలకోటలో జరిగిన తూము ప్రకాష్ రావ్ 43 వ వర్ధంతి సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట కలకోటలో ని తూము ప్రకాష్ స్మారక స్తూపం వద్దనున్న జెండాను సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ , యంగల రాములు స్తూపం వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, రాయన్నపేట తూము ప్రకాష్ రావు భవన్లో జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పార్టీ పతకాన్ని ఆవిష్కరించారు. స్మారక స్తూపాలకు కార్యవర్గ సభ్యుల తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ... 43 సంవత్సరాలు అయిన ప్రకాష్ రావును ప్రజలు ఇంకా గుర్తు చేసుకొని ఆయన వర్ధంతి ని క్రమం తప్పకుండా, కొనసాగిస్తున్నారంటే ఆయన చేసిన మంచిపనులు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని కనుకనే ప్రకాష్ రావు దన్యజీవి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ఏనుగు గాంధీ, బెజవాడ రవిబాబు, ఏపూరి రవీంద్రబాబు, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, జిల్లా సమితి సభ్యురాలు బత్తినేని నీరజ, ప్రకాష్ రావు కుటుంబ సభ్యులు తూము రోషన్ కుమార్ సుజాత, జయప్రకాష్ తేజస్వి, మాతంగి శ్రీనివాస్ రావు, ఏలూరి రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు వల్లెపోయిన జానయ్య, బొమ్మినేని హనుమంతరావు, బొమ్మినేని నాగేశ్వరరావు, శాఖా కార్యదర్శులు ఏలూరి పూర్ణచంద్రరావు, యంగల పెద్ద రమేష్, వల్లబోయిన వీరభద్రం మరిదు ఈశ్వరమ్మ మరీదు వెంకటేశ్వర్లు, బొమ్మినేని కొండలరావు, కొంగర కృష్ణయ్య, మత్స్య శాఖ అధ్యక్షులు బలుగూరీ, అచ్చయ్య, తోటపల్లి యేసు, ఏలూరి పూర్ణ చంద్, యంగల కృష్ణవేణి , ఆకెన పవన్, తదితరులు పాల్గొన్నారు .

# బి డబ్ల్యు యు యూనియన్ నాయకుల దీక్ష విరమణ

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 27 జూన్**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో అపాయింటెడ్ డే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా బహుజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను విరమింపజేయడం జరిగింది.

ఈ దీక్షలో పాల్గొన్న బి డబ్ల్యు యు రాష్ట్ర చైర్మన్ సంపత్ ముదిరాజ్ బి డబ్ల్యు యురాష్ట్ర కార్యదర్శి కుమార్ మూడు రోజులుగా నిరాహార దీక్ష కొనసాగించడంతో వారి ఆరోగ్య పరిస్థితి క్రమంగా క్షీణించింది. అయినప్పటికీ వారు తమ దీక్షను విరమించేందుకు ఏమాత్రం సిద్ధంగా లేకుండా ఉద్యమస్ఫూర్తితో నిలిచారు.

రవాణా శాఖ మంత్రివర్యులు ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నామని హామీ ఇవ్వడం తో మరియు

వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, వారు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తులో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరింత బలంగా పోరాడగలరనే ఉద్దేశంతో బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం సమాలోచించి నిర్ణయం తీసుకుంది.

ఈ సందర్భంగా గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ గారి వైద్య సలహా, అలాగే ఏ సి పి శశాంక్ రెడ్డి సూచన మేరకు, ఆమరణ నిరాహార దీక్షను విరమింపజేయడం జరిగినది.

ఈ మూడు రోజుల పాటు మా ఉద్యమానికి అండగా నిలిచి, ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ బహుజన వర్కర్స్ యూనియన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తోంది.

మా పోరాటం ఇక్కడితో ముగియలేదు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, అపాయింటెడ్ డే ప్రకటించే వరకు ఇదే స్ఫూర్తితో, మరింత బలంగా మా ఉద్యమాన్ని కొనసాగిస్తాము. భవిష్యత్తులో కూడా మీ అందరి ఆశీర్వాదం, మద్దతు, సహకారం మాకు అందుతుందని విశ్వసిస్తున్నాము

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా తుకారాం రాథోడ్

**జనసముద్రం న్యూస్ జూన్27: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**



ఉబ్బనపల్లి ప్రసాద్ కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా తుకారాం రాథోడ్ జిల్లా వైద్యాధికారులు సిబ్బందితో నిర్వహించిన జూమ్ సమీక్ష సమావేశంలో పల్స్ పోలియో కార్యక్రమం పై కీలక సూచనలు చేశారు

జూన్ 28 నుండి ప్రారంభమయ్యే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాలో 0-- 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆదేశించారు జిల్లాలో మొత్తం 98 818 మంది 0-5 సంవత్సరంలోపు పిల్లలకు పోలియో చుక్కలు ఇవ్వడం జరుగుతుంది మొత్తం925 బూత్ లు 38 ట్రాన్సిట్ పాయింట్లు 1001టీములు ఏర్పాటు చేయడం జరిగింది

పల్స్ పోలియో కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయడం అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి వైద్యాధికారి ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని డాక్టర్ తుకారాం రాథోడ్ పిలుపునిచ్చారు అదేవిధంగా పల్స్ పోలియో బ్యానర్ను కూడా ఆవిష్కరించడం జరిగినది

ఈ కార్యక్రమంలో డా రాకేష్ ప్రోగ్రాం అధికారి డా ప్రతాప్ ప్రోగ్రాం ఆఫీసర్ డిప్యూటీ డెమో నాగలక్ష్మి సిహెచ్ఓ నాగభూషణం హెచ్ ఇ వో రాంప్రసాద్ రామారావు హరికృష్ణ ప్రియా నర్సింగ్ ఆఫీసర్ పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ కొండూరు గోవర్ధన్




**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జూన్ 27**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా కల్వకుర్తి మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ నియామకమయ్యారు. హైదరాబాదులో నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభ సర్వసభ్య సమావేశంలో గోవర్ధన్ కు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ నియామక పత్రం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ మాచిపెద్ది శివకుమార్, రాష్ట్ర నాయకులు చంద్రకుమార్, బలుస శ్రీరాములు, మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియ లో ప్రతి ఒక్కరు పాల్గొన్నారు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27, 2026:**



భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు సర్వోత్తమ్ రెడ్డి, చేకుర్తి సత్యనారాయణ రెడ్డి, పోడేటి రవి, మహంకాళి శ్రీనివాస్, అన్నారు, శనివారం రోజున భీమారం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఎన్యుమరేషన్, ఫారాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పోలింగ్ బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వచ్చి ఎన్యుమరేషన్, ఫారం అందిస్తారని, అధికారులు సూచించిన విధంగా ఎన్యుమరేషన్, ఫారం నింపాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉష్క మల్ల పున్నం చంద్, అలకాటి తిరుపతి, భూక్య లక్ష్మణ్, వేల్పుల శ్రీనివాస్, జరుపుల రాజ్ కుమార్ నాయక్, కొత్త సత్తిరెడ్డి, ఉష్క మల్ల శ్రీనివాస్, భూక్య రాజకుమార్ పాల్గొన్నారు

# పేద విద్యార్థినికి లాప్టాప్ వితరణ

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, శనివారం, జూన్ 27:-**




గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం వెంకటరమణ ఇంజనీరింగ్ చదువుతున్న షేక్ ఫకీర్ కుమార్తె షహనాజ్ కి సుమారు 51 వేల రూపాయల విలువచేసే లాప్టాప్ ను అందజేసినారు. రైతు వేదిక దగ్గర విద్యార్థినికి అందజేసినారు. ఈ సందర్భంగా ఫకీర్ కుటుంబ సభ్యులు భాగం వెంకటరమణ గారిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసినారు. అదేవిధంగా గ్రామస్తులు పేద విద్యార్థికి సహాయం చేసిన వెంకటరమణ ను అభినందించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాగం నాగేశ్వరరావు, మేదరమెట్ల నాగేశ్వరరావు, షేక్ రజ్జి మొదలగు వారు పాల్గొన్నారు.

# ఖాళీగా మంచిర్యాల జిల్లా విద్యాధికారి పోస్ట్,

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు అదనపు బాధ్యతలు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27, 2026:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగా అభివృద్ధికి వేలకోట్లతో కృషి చేస్తున్న క్షేత్రస్థాయిలో పరిస్థితి లు వేరే విధంగా ఉన్నాయి, మొన్నటి వరకు మంచిర్యాల జిల్లా విద్యాధికారిగా పనిచేసిన యాదయ్య బదిలీ కావడంతో, మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారిగా, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య కు అదనపు బాధ్యతలు అప్పజెప్పారు, జిల్లాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు అనేకమైన పనులు, క్షేత్రస్థాయిలో గ్రామాల్లో, మున్సిపాలిటీలో, పనులను పర్యవేక్షించే పని ఉంటుంది, వారి శాఖలోనే నిత్యం పెద్ద ఎత్తున ప్రభుత్వం చేపడుతున్న పనులను వేగవంతం చేయడానికి కృషి చేయవలసి ఉంటుందని, అలాంటి అధికారికి మళ్ళీ జిల్లా విద్యాశాఖ అదనపు, అప్పజెప్పడంతో వారు రెండు శాఖలకు ఈ విధంగా న్యాయం చేస్తారని, ప్రజలు ప్రశ్నిస్తున్నారు, కాబట్టి వెంటనే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చర్యలు తీసుకొని రెగ్యులర్ విద్యాశాఖ అధికారిని నియమించి, మంచిర్యాల జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు, కళాశాలలో, ఉన్న సౌకర్యాలను, పరిశీలించి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు

# తహసీల్దార్ నాగార్జున పర్యవేక్షణలో సర్ ప్రోగ్రాం

**నరసాపురం జూన్ 27 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**

సర్ ప్రక్రియలో డిజిటలైజేషన్ ప్రోగ్రెస్ కు సంబంధించి తహశీల్దార్ ఇ నాగార్జున లక్ష్మణేశ్వరం, ధర్భరేవు, వేములదీవి,తూర్పుతాళ్ళు సీతారామపురం గ్రామాలు సందర్శించి డిజిటలైజేషన్ ప్రోగ్రెస్ లో వెనుకబడిన బి ఎల్ ఓ లకు పురోగతి పెంచడంలో దిశానిర్దేశం చేయడం జరిగింది. ఇఫ్ ఫార్మ్స్ సేకరించడంలో అంగన్వాడీ, ఆశ వర్కర్స్ మరియు డ్వాక్రా వి ఎ ఓ ల సహకారం తీసుకోవాలని దీనికి సంబంధించి ప్రతీ ఇంటికి వెళ్లి ఫారములను తీసుకుని డిజిటైజేషన్ చేయవలెనని తెలియచేయడం జరిగింది.



# రొట్టెల పండుగ భక్తుల రద్దీకి భారీ ఏర్పాట్లు

- పటిష్ట భద్రత నిఘా కోసం నాలుగు డ్రోన్లను ఆవిష్కరించిన మంత్రి నారాయణ
- లంగర్ ఖానా ప్రారంభం
- అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అజిత, మున్సిపల్ కమిషనర్ నందన్ తో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి

**నెల్లూరు, జూన్ 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



నెల్లూరు, రొట్టెల పండుగ రెండో రోజు సందర్భంగా బారాషహీద్ దర్గాలో చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి పరిస్థితిని సమీక్షించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అజిత, మేయర్ సుజాత, మున్సిపల్ కమిషనర్ నందన్ తదితరులతో కలిసి భక్తుల భద్రత, నిఘా కోసం ఏర్పాటు చేసిన నాలుగు అత్యాధునిక డ్రోన్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం లంగర్ ఖానాను ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు.
ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, రొట్టెల పండుగ తొలిరోజు దాదాపు 3 లక్షల మంది భక్తులు దర్గాను సందర్శించగా, రెండో రోజు 4 నుంచి 5 లక్షల మంది వరకు, ప్రధాన ఘట్టం జరిగే ఆదివారం 6 నుంచి 7 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈరోజు అర్ధరాత్రి గంధ మహోత్సవం, రేపు రొట్టెల పండుగ ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.
భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నాలుగు అత్యాధునిక డ్రోన్లను వినియోగంలోకి తీసుకువచ్చామని, రాత్రి వేళల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను అందించే ఈ డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వైలెన్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీటీవీ కెమెరాల ద్వారా దర్గా పరిసరాలు, ఘాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ సంతృప్తి చెందేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.
రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన తర్వాత గతంలో రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేసిన మంత్రి, ఈసారి ప్రభుత్వం మరో రూ.5 కోట్లు కేటాయించిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు నిధులతో కలిపి రూ.10 కోట్ల వ్యయంతో భారీ ప్రార్థనా మందిరం నిర్మిస్తున్నామని, వచ్చే రొట్టెల పండుగ నాటికి అది అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే కసుమూరు దర్గా సహా ఇతర ఆధ్యాత్మిక కేంద్రాలను అనుసంధానిస్తూ ప్రత్యేక టూరిజం సర్క్యూట్ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.
రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, గత రెండు రోజులుగా జరుగుతున్న రొట్టెల పండుగలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. చైన్ స్నాచింగ్, పిక్‌పాకెటింగ్, మిస్సింగ్ కేసులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. 12 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఆర్ ఎఫ్ ఐ డి సమాచార ట్యాగ్‌లు అందజేస్తున్నామని, వాటిలో తల్లిదండ్రుల వివరాలు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సాంకేతికత ద్వారా శనివారం మధ్యాహ్నం వరకు తప్పిపోయిన సుమారు 45 మంది పిల్లలను గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు.
దర్గా పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్రాగునీరు, అన్నదానం, వైద్య సేవలు సహా అన్ని వసతులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తులు వాహనాల్లో ఓవర్‌లోడ్ ప్రయాణాలు చేయకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు.
ఈ నెల 30వ తేదీ వరకు రొట్టెల పండుగ కొనసాగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు.

## సోషల్ మీడియా ద్వారా పరిచయమై వివాహితను వేధిస్తున్న వ్యక్తికి రిమాండ్

- సోషల్ మీడియా పరిచయాలపై అప్రమత్తం గా ఉండాలి
- నరసాపురం టౌన్ సిఐ ఆకుల రఘు

**నరసాపురం జూన్ 27 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



వివాహితను సోషల్ మీడియా ద్వారా పరిచయం చేసుకొని ఆమెను ఫేక్ న్యూడ్ వీడియో లతో ఇబ్బంది పెడుతున్న కేసులో ముద్దాయిని పట్టణ పోలీసులు శనివారం ఆరెస్టు చేశారు. పట్టణ పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ కు చెందిన పిర్యాది అయిన వివాహితకు 10 సంవత్సరాలు క్రితం వివాహం అయినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం భర్త ఉద్యోగ నిమిత్తం నరసాపురం రుస్తుంబాద నందు ఉంటుండగా ఛత్తీస్గఢ్ రాష్ట్రం జశిపూర్,టెనె ప్రస్తుతం మురబాద్, రాంచీ, జార్ఖండ్ కు చెందిన దీపక్ కుమార్ పాఠక, తండ్రి అచ్చితనంద పాఠక అను వ్యక్తి ఇన్ స్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకున్నాడు. ఫేక్ న్యూడ్ వీడియోలను సృష్టించి ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులతో పాటు ఆమె పేరు మీద సోషల్ మీడియా నందు నకిలీ అక్కౌంట్" సృష్టించి, ఫేక్ వీడియోలను సోషల్ మీడియాలో పెట్టీ బ్లాక్మెయిల్ కు పాడుతున్నట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొంది అని తెలిపారు. బాధితురాలు ఇచ్చిన పిర్యాదుపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసు ను అత్యంత ప్రతిష్టాత్మకముగా తీసుకొని, ముద్దాయిల పట్టుకొనుటకు ఉన్నత అధికారులు జిల్లా ఎస్పీ నయీం , నరసాపురం డీ ఎస్పీ సుధాకర్ సూచనల మేరకు నరసాపురం పట్టణ సి ఐ ఆకుల రఘు నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టి ముద్దాయిను పట్టణ పరిధిలోని రుస్తుంబాద వద్దగల కునపరెడ్డి కన్వెన్షన్ సమీపంలో వుండగా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పైన తెలిపిన ముద్దాయిని రిమాండ్ నిమిత్తం నరసాపురం కోర్టునకు తరలించారు . పై కేసును ఛేదించుటలో ప్రతిభ చూపించిన సి ఐ ఆకుల రఘు, ఎస్ ఐ పి ప్రేమ్ రాజు, హెడ్ కానిస్టేబుల్ వేణు (1853), పి సి లు కనక రాజేష్ (803), బి రాజేష్ (2011), సత్య నారాయణ (2457) లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు కోసం సిఫార్సు చేశారు.

# పవిత్ర పుణ్యక్షేత్రాల్లో బర్తడే పార్టీల....

- ఆలయ అర్చకులు అధికారులు ఏమి చేస్తున్నారు...
- తీవ్రంగా ఖండించిన బిజెపి ఏలూరు జిల్లా ధార్మిక జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మీనాచార్యులు.

**కుక్కునూరు, 27 జూన్, 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**





గోకుల తిరుమల పారిజాతగిరి ఆలయ పవిత్రతను భంగపరిచిన సినీ బృందంపై ధ్వజం -- డైరెక్టర్ ప్రసాద్ రాజు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు బిజెపి ధార్మిక సెల్లు జిల్లా కోకన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు. నిన్న అన్ని పేపర్లలోనూ షూటింగ్ సంబంధించిన వార్తను చూసి తక్షణమే స్పందిస్తున్నాను. అని వారి సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ
ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం, భక్తుల కొంగుబంగారం అయిన శ్రీ గోకుల తిరుమల పారిజాతగిరి వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఇటీవల జరిగిన ఘటనను బీజేపీ ధార్మిక సెల్ తీవ్రంగా ఖండిస్తోంది.
ఆలయంలో సినిమా షూటింగ్‌ల పేరుతో పవిత్రమైన స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి, ఆ వెంటనే హిందూ సంప్రదాయాలకు, ఆగమ శాస్త్ర నియమాలకు విరుద్ధంగా ఆలయ ప్రాంగణంలో ఒక నటి పుట్టినరోజు వేడుకలు జరపడం, కేకు కట్ చేసి సంబరాలు చేసుకోవడం అత్యంత శోచనీయం. ఆలయ ప్రాంగణంలో ఎంత జరుగుతున్న ఆలయ అధికారులు అర్చకులు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. హైందవ ధర్మ నిలయాలైన దేవాలయాలను కేవలం వినోద కేంద్రాలుగానో, లౌకిక వేడుకలకు వేదికలుగానో మార్చాలని చూడటం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరచడమే.
సనాతన ధర్మం ప్రకారం, ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం ఆలయ ప్రాంగణంలో ఇలాంటి పాశ్చాత్య సంస్కృతి వేడుకలకు తావులేదు. దేవుని సన్నిధిలో పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.
ఈ అపచారానికి కారణమైన సినిమా దర్శకుడు ప్రసాద్ రాజు, తక్షణమే ప్రపంచవ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వరస్వామి భక్తులకు, హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి.
పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో ఇలాంటి లౌకిక సంబరాలకు, కేక్ కటింగ్స్ వంటి పాశ్చాత్య సంస్కృతి చర్యలకు అనుమతించిన ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు భక్తులకు సమాధానం చెప్పాలి.
ఆగమ శాస్త్రాల ప్రకారం ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ దోషానికి గాను తక్షణమే శాస్త్రోక్తంగా సంప్రోక్షణ (శుద్ధి పుణ్యాహవాచనం) కార్యక్రమాలను నిర్వహించాలి.
సినిమా షూటింగుల ముసుగులో హిందూ దేవాలయాల పవిత్రతతో ఆడుకుంటే బీజేపీ ధార్మిక సెల్ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం అన్నారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖను డిమాండ్ చేశారు.

## సిటీ నియోజకవర్గంలో రెండేళ్లలో నాలుగున్నర కోట్ల భారీ సాయం

- 56 మందికి 50 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ అనేది పేదల పాలిట సంజీవిని గా పనిచేస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 56 మంది లబ్ధిదారులకు 50,34,141 రూపాయల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి నారాయణ చేతులమీదుగా క్యాంపు కార్యాలయంలో శనివారం పంపిణీ చేశారు. గత రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో 489 మందికి 4,55,33,833 రూపాయల విలువైన చెక్కులను అందజేసి ఆదుకున్నామని మంత్రి వెల్లడించారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా నారాయణ మెడికల్ కాలేజ్ యాజమాన్యం ప్రారంభించిన నారాయణ నేత్రజ్యోతి,దంత సురక్ష ద్వారా కేవలం 4 నెలల్లోనే 10 వేల మందికి పైగా వైద్య పరీక్షలు చేసి, ఆరు వేల మందికి ఉచితంగా కంటి అద్దాలు, మరో ఐదు వేల మందికి దంత పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను డిసెంబర్ కల్లా వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు.
చండీఘర్ తరహాలో నెల్లూరుని గ్రీన్ సిటీ చేస్తానన్నారు.ప్రభుత్వ హైస్కూల్స్ ని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేస్తున్నామన్నారు.అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు విమర్శలు చేస్తున్నారని,సద్విమర్శలు చేస్తే స్వీకరించి సరిచేసుకుంటామన్నారు.
ప్రతీది రాజకీయం చేసి లబ్ది పొందాలని చూడటం సరికాదని హితవు పలికారు.వైసీపీ నేతలు తీరు మార్చుకోకపోతే జన ఛీత్కారానికి గురికాక తప్పదని హెచ్చరించారు.
ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి,పొట్లూరి రామకృష్ణ,డివిజన్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట సాగుకు సమృద్ధి నీటి సరఫరా చేయాలి " ఎమ్మెల్యే విజయ శ్రీ "

**నెల్లూరు, జూన్ 27, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**



నియోజకవర్గంలోని అన్నదాతలు ఖరీఫ్ సీజన్ లో వేయనున్న వరి నాట్లుకు అవసరమైన నీటి సరఫరా సమృద్ధిగా జరగాలని ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ అభిప్రాయపడ్డారు. శనివారం ప్రత్యేక కార్యక్రమంగా ధర వారి సత్రం ఎంపీడీవో కార్యాలయంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుగంగ నీరు సకాలంలో చెరువులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై వారి అభిప్రాయాలు సేకరించారు. సమావేశం అనంతరం సూళ్లూరుపేట, దొరవారి సత్రం మండలాల పరిధిలో ప్రవహిస్తున్న తెలుగు గంగ బ్రాంచ్ కెనాల్ గేట్లు, ఫీల్డ్ ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. సాగునీరు, తాగునీరు సరఫరా లో ఎటువంటి అంతరాయాలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎవరిని విస్మరించదని, అన్నదాతలను ఆదుకోవడంలో ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి నెల వల సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షుడు వేమసాని. శ్రీనివాసులు నాయుడు, మండల ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, తాసిల్దార్ రాజేంద్ర, ఇరిగేషన్ డి ఇ కస్తూరయ్య, ఎం ఏ ఓ, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి శ్రీ రేణుక ఏల్లమ్మ తల్లి బోనాలు





- మొక్కులు చెల్లించుకున్న కేకే ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు
- ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషంగా ఉండాలని మొక్కులు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 27**

ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.రెడ్డి సంక్షేమ సంఘం ఇంటికో బోనం ఎత్తారు, గ్రామంలో ప్రధాన వీధుల గుండా పోచమ్మ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వరకు గ్రామ ప్రధాన వీధుల గుండా పోతరాజుల విన్యాసాలు పూనకాలతో డప్పు చప్పులతో భారీగా జరిగింది
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగేల్లి వెంకటరెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య,మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి,రొడ్డ రామచంద్రం,గౌస్,నంది కిషన్,గుర్రాల రాజిరెడ్డి,మెండే శ్రీనివాస్,బాలయ్య,ప్రవీణ్ సంతోష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భీమారంలో హమ్ బంజారా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27,2026:**



భీమారం మండల కేంద్రంలో నీ క్రీడా మైదానంలో శనివారం రోజున కుమార్ 11 క్రికెట్ టీం, ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హమ్ బంజారా క్రికెట్ టోర్నమెంట్ భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం, ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ భూక్య రాజ్ కుమార్ నాయక్ ప్రారంభించారు, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ కు 33 టీం లు పేర్లు నమోదు చేసుకున్నట్టు, క్రీడ పోటీలలో గెలుపొందిన విజేత జట్టుకు 30 వేల రూపాయలు, రన్నర్ జట్టుకు 20వేల రూపాయలు అందించనున్నట్టు తెలియజేశారు, ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ భూక్య రాజ్ కుమార్ నాయక్, మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని, తమ ఫౌండేషన్ తరపున యువతకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు, భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం, మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న, ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నట్టు, ప్రతి ఒక్క యువకుడు ఆటలు ఆడాలని, సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రికెట్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కావలి ఎమ్మెల్యే వినూత్న కార్యక్రమం

- డయల్ యువర్ ఎమ్మెల్యే కి శ్రీకారం

**నెల్లూరు, జూన్ 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంలో దిట్ట కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.. ప్రజలతో ఏ విధంగా మెలిగితే వారికి దగ్గరవుతామో ఆయనకు తెలిసినంతగా మరొకరికి తెలియదంటే అతిశయోక్తి కాదు. ప్రజలకు దగ్గర అయ్యేందుకు ఇటీవల ఆయన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజలు ఏ సమస్య ఉన్న నేరుగా ఆయన ఫోన్ కి ఫోన్ చేసి తెలుపుకునే ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. మొత్తం 67 ఫోన్ కాల్స్ రాగా అందులో కొన్నింటికి సత్వర పరిష్కారం చూపించారు. ఇవి కాకుండా 274 మిస్ డ్ కాల్స్ రికార్డ్ అయ్యాయి. వాళ్లందరికీ ఎమ్మెల్యే కార్యాలయం నుంచి తిరిగి ఫోన్లు చేసి సమస్య కనుక్కునే ఏర్పాటు చేశారు. డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ప్రారంభించిన జిల్లాలో మొట్టమొదటి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి. ప్రతినెల ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన చెబుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన ఫోన్ నెంబరు, ఒక ఉద్యోగిని నియమిస్తూ చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు

## చిన్న వెంకన్న నిత్యాన్నదాన పథకానికి విరాళాలు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 27 ద్వారకాతిరుమల ప్రతినిధి.**





ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరూ భక్తులు శనివారం రూ.2,11,123 /- కి కె .జగ్గవరంకి చెందిన వెంకట సాయి సందీప్ దంపతులు రూ.1,00,007/- మరొక దంపతులు ఉండ్రాజవరంకి చెందిన తాతిని అమృత కుటుంబ సభ్యులు రూ.1,11,116/-విరాళాన్ని చెక్కు ద్వారా ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు ,సూపర్నెంట్ ఐవి రామారావు,దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభం.





**జనసముద్రం న్యూస్ జూన్ 27 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాస్త్రోక్తంగా పనులు చేపట్టాలి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు -- జిల్లా కలెక్టర్ అంకిత్

భారతదేశంలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పునరుద్ధరణ పనులు ఆగమ శాస్త్ర ప్రకారం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఘనంగా ప్రారంభించడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తెలిపారు.

శనివారం నాడు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆలయ పునరుద్ధరణ పనులు జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట మరియు అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా ఉదయం 7.30 గంటలకు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రసిద్ధిగాంచిన భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం మాడవీధులు భక్తులకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టి దేవస్థానమును టెంపుల్ సిటీగా రూపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 540 కోట్ల రూపాయలను మంజూరు చేసి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం జరిగిన రోజునే గౌరవ ముఖ్యమంత్రి చేతులు మీదుగా శంకుస్థాపన చేయించడం జరిగిందని, మొదటి విడతగా 350 కోట్లు విడుదల కాగా ప్రస్తుతం 200 కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన ఈ దేవస్థానానికి భక్తులు అధికంగా వస్తున్నందున వారు ఎటువంటి ఆటంకాలు లేకుండా దర్శనం చేసుకునేలా సౌకర్యాలు కల్పిస్తూ పునరుద్ధరణ పనులు జరిపించడం జరుగుతుందని, 2027 జూన్ మాసంలో ప్రారంభమయ్యే గోదావరి పుష్కరాల నాటికి పూర్తిస్థాయిలో దేవస్థానం పునరుద్ధరణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులను ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా, సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్త పద్ధతిలో నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

పునరుద్ధరణ పనుల సందర్భంగా ఆలయ పవిత్రతకు, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి నిర్మాణ ప్రక్రియను వేద పండితులు, ఆగమ శాస్త్ర నిపుణుల సూచనల మేరకు చేపట్టాలని పేర్కొన్నారు.

అదేవిధంగా, పనుల కారణంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్వామివారి దర్శనం, నిత్య పూజలు, అర్చనలు, ఇతర సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, తాగునీరు, పరిశుభ్రత, భద్రత తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

పునరుద్ధరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర రావు, ఇరిగేషన్ ఈ ఈ జానీ భద్రాచలం డిప్యూటీ తాసిల్దార్ ధనియాల



వెంకటేశ్వర్లు సర్పంచ్ పూనెంకృష్ణ ఈవో గ్రామపంచాయతీ శ్రీనివాస్ మరియు వేద పండితులు, దేవస్థానం అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇది ఇలా ఉండగా భద్రాచలం రామాలయంలో అపచారాలు జరుగుతున్నాయని, అసత్య గోత్ర ప్రవరలతో స్వామి వారి కళ్యాణం, ఇతర కైంకర్యాలు జరుపుతుండడంతో శ్రీరామ భక్తులు ఆవేదన చెంది అనేక రూపాలలో శాంతియు తంగా అసంతృప్తిని కూడా వ్యక్తం చేయడం జరిగింది. ఈ విషయంఉన్నత న్యాయస్థానం వరకు వెళ్లిన విషయం తెలిసిందే, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చొరవతో భద్రాచలం రామాలయం పునరుద్ధరణకార్య క్రమం(జగద్గురు శ్రీ శ్రీ శ్రీ కంచిస్వామి వారు

శ్రీశ్రీశ్రీరామానుజా చార్యస్వామి)వార్ల నేతృత్వంలో రామాలయం అభివృద్ధి పనులు జరిగితే వివాదాలకు దూరంగా శతాబ్దాల పాటు భద్రాద్రి రామాలయం జగత్ విఖ్యాతి చెందుతుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

# తన రాజకీయ గురువుకు 'గురుదక్షిణ'గా రాష్ట్ర జలహక్కులను తాకట్టు పెడుతున్న రేవంత్.. తెలంగాణను ముంచే 'ముంపు మేస్త్రి'గా మారాడు..

- -మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు
- నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి అజ్ఞానం.. నేడు తెలంగాణకు మరణ శాసనంగా మారింది.కేసీఆర్ గారు పోరాడి సాధించిన ప్రాజెక్టుల అనుమతులను గాలికి వదిలేసి.. తన రాజకీయ స్వార్థం కోసం రాష్ట్ర భవిష్యత్తును రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దల కాళ్ల దగ్గర తాకట్టు పెడుతున్నాడు..కర్ణాటక, ఏపీ అక్రమ ప్రాజెక్టులతో తెలంగాణను ముంచుతుంటే.. అడ్డుకోవాల్సిన సీఎం వారితో కలిసి సంబరాలు చేసుకోవడం సిగ్గుచేట.మంత్రి ఉత్తమ్‌ను బయటపెట్టి.. ఏపీ అధికారితో సీక్రెట్ మీటింగ్ లో ముగ్గురు సీఎంలు చేసుకున్న ఆ 'చీకటి ఒప్పందం' ఏంటో రేవంత్ బయటపెట్టాలి..నదుల అనుసంధానం పేరిట ఏపీ జలదోపిడీకి రెడ్ కార్పెట్ వేస్తూ.. తెలంగాణ సమ్మక్క సాగర్ ప్రాజెక్టును రేవంత్ బలిపెడుతున్నాడు.కూలగొట్టే హైడ్రాకు 'హిట్లర్' స్ఫూర్తన్న రేవంత్ రెడ్డి.. మన నీళ్లు ఎత్తుకుపోతుంటే ఫిడేల్ వాయించిన 'నీరో చక్రవర్తి'లా చోద్యం చూస్తున్నాడు..కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో ఏకంగా 383 టీఎంసీల అనుమతులు సాధిస్తే.. ఈ కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్లలో కనీసం ఒక్క టీఎంసీకి కూడా అనుమతి సాధించలేదు.

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు కర్ణాటకలో జరిగిన తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమై చారిత్రక ఒప్పందం చేసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి సంబరాలు చేసుకోవడం పూర్తిగా హాస్యాస్పదం, తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం. అని మండిపడ్డారు కర్ణాటక ప్రభుత్వం తుంగభద్రకు దిగువన, =ఐూ కు ఎగువన 35 టీఎంసీల సామర్థ్యంతో 'నవలి రిజర్వాయర్' నిర్మాణానికి పూనుకుంద నీ మరోవైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్డీఎస్ దిగువన, సుంకేసుల ఎగువన 20 టీఎంసీల సామర్థ్యంతో 'గుండ్రేవుల' ప్రాజెక్టు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది.ఈ విధంగా ఇటు కర్ణాటక, అటు ఆంధ్రప్రదేశ్ కలిసి మొత్తం 55 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునేలా చేస్తున్న ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంద నీ వెల్లడించారు గుండ్రేవుల ప్రాజెక్టుపై 2013 నాటి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ జడ్జిమెంట్‌లో చాలా స్పష్టంగా ఉంది.. సిల్టేషన్ సమస్య ఉంటే ప్రత్యామ్నాయాలు చూసుకోవాలి తప్ప కొత్త ప్రాజెక్టు కట్టాల్సిన అవసరం లేదని, గుండ్రేవులకు నీటి కేటాయింపులు చేయలేమని తేల్చి చెప్పింద నీ గత తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఏపీ ప్రభుత్వం గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించే ప్రయత్నం చేస్తే తీవ్రంగా వ్యతిరేకించి, నిరసన తెలపడం ద్వారా దాన్ని కోల్డ్ స్టోరేజీలో పడేశాం. ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుచరుడు, శిష్యుడైన వ్యక్తి తెలంగాణకు ముఖ్యమంత్రి అవ్వడం వల్లే మళ్లీ గుండ్రేవుల ప్రాజెక్టును తెరమీదకు తీసుకొచ్చార నీ అన్నారు తుంగభద్ర నదిపై ఈ 55 టీఎంసీల నీటిని అటు కర్ణాటక, ఇటు ఏపీ ఆపేస్తే ఆ నీరు అల్టిమేట్‌గా శ్రీశైలం ప్రాజెక్టుకు రాదు.. దీనివల్ల శ్రీశైలంపై ఆధారపడిన కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై తీవ్ర ప్రభావం పడుతుంద నీ ముఖ్యమంత్రుల సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని, మన రాష్ట్ర ఇంజనీర్లను లోపలికి రానివ్వకుండా బయటే కూర్చోబెట్టారు.కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులతో పాటు కేవలం కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి కాంతారావు మాత్రమే ఆ సమావేశంలో పాల్గొన్నారు.ఏపీతో అనుబంధం ఉండి, చంద్రబాబు నాయుడు తనకున్న పలుకుబడితో కేంద్రంలో కార్యదర్శిగా నియమింపజేసుకున్న కాంతారావు సమక్షంలో జరిగిన ఆ సీక్రెట్ మీటింగ్ లో కుదిరిన అగ్రిమెంట్ ఏంటో రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెల్లడించాల నీ దేవాదుల ఏ దేశంలో ఉందో తెలియదు, నల్లమల ఏ రాష్ట్రంలో ఉందో తెలియదు.. బచావత్ ట్రిబ్యునల్‌కు, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు తేడా తెలియక గతంలో అనేకసార్లు అభాసుపాలైన రేవంత్ రెడ్డికి నదీ జలాలపై అవగాహన తక్కువ, ఆగమాగం ఎక్కువ.మూడు రాష్ట్రాల మధ్య గొప్ప ఒప్పందం జరిగిందంటున్న రేవంత్ రెడ్డి.. ఆర్డీఎస్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు రావాల్సిన 15.9 టీఎంసీల న్యాయమైన వాటా సాధించారా లేదా స్పష్టం చేయాల నీ డిమాండ్ చేశారు నాడు కేసీఆర్ గారు తుమ్మిళ్ల లిఫ్ట్ పెట్టి కనీసం 50 వేల ఎకరాలకైనా నీళ్లు వచ్చేలా చేశారు.. మరి నిన్నటి మీటింగ్‌లో ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం రావాల్సిన 15.9 టీఎంసీల గురించి కేంద్రమంత్రితో రేవంత్ రెడ్డి ఏదైనా స్పష్టమైన హామీ తీసుకున్నారా?తుంగభద్ర నదిపై కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా, ఎలాంటి అనుమతులు లేకుండా కురుడి 2 టీఎంసీలు, చిక్కలపర్వి 2.5 టీఎంసీల బ్రిడ్జ్ కం బ్యారేజ్, చుక్కలమంచి 5 టీఎంసీల బ్రిడ్జ్ కం బ్యారేజ్ పేరుతో మొత్తం 9.5 టీఎంసీల సామర్థ్యంతో మూడు బ్యారేజీలు కడుతోంద నీ వివరించారు కర్ణాటక బ్యారేజీల వల్ల తెలంగాణకు నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి ఆ సమావేశంలో కనీసం మాట్లాడలేదు.. వీటిని నిలిపివేయాలని కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్ నుంచి ఎలాంటి హామీ తీసుకోలేదు.కర్ణాటక అడిషనల్ చీఫ్ సెక్రటరీ మన ఇరిగేషన్ కార్యదర్శికి రాసిన లేఖలో.. 'చిక్కమంచి, చిక్కలపర్వి ప్రాజెక్టులపై తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరాలు చెప్పవద్దు, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లకుండా సైలెంట్‌గా ఉండండి' అని కోరినట్లు స్పష్టంగా ఉంద నీ తెలిపారు కర్ణాటక కడుతున్న ఈ మూడు అక్రమ ప్రాజెక్టుల పనులు ప్రారంభమై ఏడాది దాటి, ఇప్పటికే సగానికి పైగా పూర్తయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేంద్రానికి గానీ, కృష్ణా బోర్డుకు గానీ ఎలాంటి అభ్యంతరాలు తెలపకుండా మౌనంగా ఉండి కర్ణాటకతో కుమ్మక్కైంది.పైన కర్ణాటక 35 టీఎంసీల నవలి, 9.5 టీఎంసీల బ్యారేజీలతో మొత్తం 45 టీఎంసీల నీటిని ఆపేస్తే.. రేపు ఆర్డీఎస్‌కు 5 టీఎంసీలు కూడా రావు.. శ్రీశైలంకు నీళ్లు తగ్గి పాలమూరు జిల్లా పూర్తిగా ఎడారిగా మారి ఆగమైపోతుంద నీ అన్నారు తెలంగాణను పోరాడి సాధించిన పార్టీగా బీఆర్ఎస్.. రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు రాష్ట్ర నీటి హక్కులను హరిస్తానంటే చూస్తూ ఊరుకోదు.. గోదావరి, కృష్ణా జలాల్లో ఒక్క చుక్క నీరు తగ్గినా, ఎక్కడ కాంప్రమైజ్ అయినా ఊరుకునే ప్రసక్తే లేదు.గోదావరి నదిలో తెలంగాణకు 968 టీఎంసీల నికర నీటి కేటాయింపులు ఉండగా, బీఆర్ఎస్ హయాంలో 830 టీఎంసీలకు పూర్తి అనుమతులు తెచ్చుకున్నాం.. మరో 138 టీఎంసీలకు అనుమతులు రావాల్సి ఉంద నీ తెలిపారు గతంలో 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, టీడీపీలు గోదావరిలో కేవలం 265 టీఎంసీలకే అనుమతులు తెచ్చాయి.. అంటే ఏడాదికి సగటున 4.48 టీఎంసీలు సాధిస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం తొమ్మిదిన్నరేళ్లలో 383 టీఎంసీలకు ఏడాదికి సగటున 40.36 టీఎంసీలు అనుమతులు సాధించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా ఇప్పటివరకు ఒక్క టీఎంసీ నీటికి కూడా కొత్తగా అనుమతులు సాధించలేద నీ తెలిపారు నదుల అనుసంధానం జరగాలంటే ముందు తెలంగాణ 968 టీఎంసీల ప్రాజెక్టుల అనుమతులన్నీ క్లియర్ కావాలని బీఆర్ఎస్ నాడే కేంద్రానికి తేల్చి చెప్పింది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు సాధించకుండానే నదుల అనుసంధానానికి ఎలా ముందుకు వెళ్తోంది?పెండింగ్‌లో ఉన్న 138 టీఎంసీలకు సంబంధించి సమ్మక్క సాగర్ 47 టీఎంసీలు, వార్ధ ప్రాజెక్టు 20 టీఎంసీలు, ఎల్లంపల్లి 30 టీఎంసీలు డీపీఆర్‌లను బీఆర్ఎస్ ప్రభుత్వం ఢిల్లీలో సబ్మిట్ చేసింది.. కానీ రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం, క్లియరెన్స్ లేకపోవడం వల్ల సమ్మక్క సాగర్, వార్ధ డీపీఆర్‌లు వెనక్కి వచ్చాయ నీ ఛత్తీస్‌గఢ్‌లో మిగిలిన 147 టీఎంసీల నదుల అనుసంధానం చేయాలని, ఆ అనుసంధానం తెలంగాణ భూభాగం సమ్మక్క సాగర్ నుండి నాగార్జున సాగర్ నుంచి వెళ్లాలని, అందులో సగం నీళ్లు 74 టీఎంసీలు తెలంగాణకు ఇవ్వాలని బీఆర్ఎస్ నాడే కేంద్ర ప్రభుత్వంతో జరిగిన సమావేశాల్లో వందల సార్లు మినట్స్ ఆఫ్ మీటింగుల్లో రికార్డు చేయించింద నీ రేవంత్ రెడ్డి మన 968 టీఎంసీల హక్కుల గురించి ఆలోచించకుండా, గోదావరి-బనకచర్ల ఇంటర్ లింకింగ్‌కు ఓకే చెప్తూ తెలంగాణకు తీవ్ర నష్టం చేస్తున్నాడ నీ అన్నారు ఏపీ తనకున్న 512 టీఎంసీల వాటాను పూర్తిగా వాడేసుకుని, ఇప్పుడు నదుల అనుసంధానం పేరిట గోదావరి నుండి మరో 200 టీఎంసీల నీటిని తరలించాలని చూస్తోంది.. దీనిపై రేవంత్ రెడ్డి తెలంగాణకు దక్కాల్సిన సగం వాటా కోసం వాదించడం లేద నీ పోలవరం-బనకచర్ల లింకింగ్ తెలంగాణ నుంచి కాకుండా ఆంధ్రా పోలవరం నుంచే పోయే విధంగా రేవంత్ రెడ్డి అగ్రిమెంట్లు చేసుకున్నారని పత్రికల్లో లీకులు వస్తున్నాయి..

## అమడగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన

**జనసముద్రం న్యూస్27/06/2026**



సత్యసాయి జిల్లా ఆమడగూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బస్టాండ్ పురవీధుల కూడా పల్స్ పోలియో అవగాహనఅవగాహన ర్యాలీ నిర్వహించబడింది.ఈ ర్యాలీ సందర్భంగా పోలియో నిర్మూలనపై అవగాహన కల్పించారు. "రెండు చుక్కలు -- జీవితాంతం రక్షణ", "నిండు జీవితానికి రెండు చుక్కలు ", "5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి" వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు.ఈ సందర్భంగా డాక్టర్ చందన్ కుమార్ గారు మాట్లాడుతూ, 0--5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, గతంలో చుక్కలు వేసినా కూడా ప్రభుత్వం నిర్వహించే ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో మరోసారి వేయించడం అవసరమని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు సమీపంలోని పోలియో బూత్‌ను సందర్శించి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ చందన్ కుమార్, సూపర్వైజర్ ఇర్ఫాన్ భాషా, సిహెచ్ఓ/ ఎం ఎల్ హెచ్ పి లు , హెల్త్ అసిస్టెంట్ లు , ఏఎన్ఎం లు మరియు ఆశా లు పాల్గొన్నారు.

## ఈనెల 28న యర్రబాలెం లో జరుగనున్న జనసేన పార్టీ సమాచార సేకరణ కమిటీ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూన్ 27;**




గంధం మల్లయ్య, రుద్రాల రవి(నిర్మాణ సారథి) భీమా వెంకటేశ్వర్లు(నిర్మాణ సారథి).

వెల్దుర్తి మండల జనసేన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, వీర మహిళలకు, జనసైనికులు అందరికీ నా విన్నపం జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ వెల్దుర్తి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య ఆధ్వర్యంలో నేడు అనగా 28-06-2026 సాయంత్రం 4గం.ల ప్రాంతంలో వెల్దుర్తి మండలం యర్రపాలెం గ్రామంలో మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది . కావున వెల్దుర్తి మండలం లో ఉన్న ప్రతి యొక్క జన సైనికులు, వీర మహిళలు గ్రామస్థాయి నాయకులు, మండల పార్టీ నాయకులు రావాల్సిందిగా మనవి. ఈ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం 27-06-2026 న జనసేన పార్టీ అధ్యక్షులు కొనెదల పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన ఆదేశాల మేరకు నూతన గ్రామ, మండల నియోజకవర్గ స్థాయి కమిటీ నియమకాలు గురించి చర్చించుకోవడం జరుగుతుంది. కనుక అందరూ ఖచ్చితంగా రావాల్సిందిగా విన్నవించుకుంటున్నాం అని
వెల్దుర్తి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు,
జనసేన నిర్మాణ సారథులు, మాచర్ల నియోజకవర్గ మెంబెర్ గంధం మల్లయ్య తెలియజేశారు.

## భార్య భర్తల మధ్య ఘర్షణ, భర్త ఆత్మహత్య

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, జూన్ 27;**



మాచర్ల పట్టణానికి చెందిన నాగులపాటి రవిచంద్ర వృత్తిరీత్యా కారు నడుపుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. అంతా సజావుగానే సాగుతుందనుకున్న సమయంలో, శుక్రవారం రాత్రి భార్యాభర్తల మధ్య ఒక చిన్నపాటి వివాదం జరిగింది.ఈ గొడవతో తీవ్ర మనస్తాపానికి గురైన రవిచంద్ర, శనివారం తెల్లవారుజామున అందరూ నిద్రిస్తున్న సమయంలో తన నివాసంలోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కొద్దిసేపటి తర్వాత నిద్రలేచిన భార్య, భర్త ఫ్యాన్‌కు వేలాడుతుండటం చూసి షాక్‌కు గురైంది. వెంటనే ఆమె బంధువులకు సమాచారం అందించింది. మాచర్ల పోలీసువారు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.

## ఆదర్శంగా డిండి యువత చేయూత ఫౌండేషన్ సేవలు

**మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయంగా 10,000**
**ఉచితంగా డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్**

**జనసముద్రం న్యూస్ జూన్ 27: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రానికి చెందిన మీసాల కుమార్ మృతి చెందడం జరిగింది.శనివారం డిండి యువత చేయూత ఫౌండేషన్ సభ్యులు కుమార్ పార్థివదేహాన్ని సందర్శించి,పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,ఫౌండేషన్ తరపున 10వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వారు మాట్లాడుతూ డిండి యువత చేయూత అనే నినాదంతో గ్రామంలో ఎవరు మరణించిన కులమత బేధం లేకుండా,ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా సహాయపడాలన్న దృఢ సంకల్పంతో ఫౌండేషన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫౌండేషన్ సభ్యుల సహాయ,సహకారాలతో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామన్నారు.ఉచితంగా డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను ఇస్తున్నామని తెలిపారు.ఈ సేవను నిరంతరం కొనసాగిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఏటి కృష్ణ,బాదమోని శ్రీనివాస్ గౌడ్,మునగపాటి శ్రీను, బొల్లె శైలేష్,చింతపల్లి నరేష్ పాల్గొన్నారు.

## విద్యా కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్గా గోవర్ధన్



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జూన్ 27**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా కల్వకుర్తి మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ నియామకమయ్యారు.
హైదరాబాదులో నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభ సర్వసభ్య సమావేశంలో గోవర్ధన్ కు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ నియామక పత్రం శనివారం అందజేశారు.

ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ మాచిపెద్ది శివకుమార్, రాష్ట్ర నాయకులు చంద్రకుమార్, బలుస శ్రీరాములు,మేడిశెట్టిసురేష్, ఉప్పు ఆంజనేయులు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## నిండు జీవితానికి రెండు చుక్కలు.
## నేడు..ద్వారకాతిరుమలలో పల్స్ పోలియో కార్యక్రమం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 27 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

నిండు జీవితానికి రెండు చుక్కలు – ఈ నినాదాన్ని నిజం చేస్తూ, చిన్నారుల భవిష్యత్తును ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ద్వారకాతిరుమల పరిసర ప్రాంతాల్లోని ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు వైద్యారోగ్య శాఖ సర్వం సిద్ధం చేసింది. ఆదివారం నిర్వహించనున్న 'జాతీయ పల్స్ పోలియో టీకా దినోత్సవం'ను విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగావైద్యాధికారిమాట్లాడుతూ.. 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా పక్షవాతం దరిచేరకుండా కాపాడుకోవచ్చు. గతంలో టీకాలు వేయించినప్పటికీ, బూస్టర్ డోసుగా ఈ చుక్కలు తప్పనిసరిగా వేయించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్నారిని వదిలిపెట్టకూడదు అని ఆయన సూచించారు. ఉదయం 7:00 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు.ద్వారకాతిరుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు మండలంలోని అన్ని ప్రత్యేక టీకా కేంద్రాలు.తల్లిదండ్రులు తమ చిన్నారులతో పాటు వ్యాక్సినేషన్ కార్డులను వెంట తీసుకురావాలని, ఈ మహత్తర ప్రజా ఆరోగ్య కార్యక్రమంలో పాల్గొని మన ప్రాంతాన్ని 'పోలియో రహిత' ప్రాంతంగా నిలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకస్మిత తనిఖీలు..!






**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జూన్ 27;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులను, సదుపాయాలను తనిఖీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో సగం పనులు చేసి, వదిలేసిన పాఠశాల అదనపు తరగతి గదులను పరిశీలించారు. పూర్తి చేయడానికి అవసరమైన నిధులు గురించి ప్రిన్సిపాల్ ను అడిగి ఆరా తీశారు. అనంతరం విద్యార్థులకు అందించే నూతన పాఠ్యపుస్తాకాలు, మధ్యాహ్న భోజనం వంటి అంశాలను పర్యవేక్షించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జూలకంటి వెంకటరెడ్డి, గోగుల వెంకటరామిరెడ్డి, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, బోయ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పార్ధ సారధిని అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్**
**ఈ.మనోహర్, జూన్ 27,**



ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలను అత్యంత ఘనంగా, విజయవంతంగా రాజమండ్రి లో 6,7 తేదీలు జూన్ నెలలో నిర్వహించి సబ ల కన్వీనర్ గా వ్యవహరించిన ప్రముఖ కవి , రచయిత, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ప్రణాళిక అధికారి డాక్టర్ టి.పార్ధ సారధిని ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు అభినందించారు, ముఖ్యమంత్రిని అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా పార్ధసారధి కన్వీనర్ గా ఇటీవల రాజంహేంద్రవరం లో ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల నిర్వహణ, శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల గురించి వివరించారు. తెలుగు భాషా వికాసం, సాహిత్యాభివృద్ధి కోసం పార్ధసారధి చేపడుతున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఆసక్తిగా తెలుసుకున్నారు,
ఈ సందర్భంగా ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలను విజయవంతంగా నిర్వహించినందుకు పార్ధ సారధిని ముఖ్యమంత్రి అభినందిస్తూ, తెలుగు భాషా, సాహిత్య పరిరక్షణకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సాహిత్యాన్ని సమాజానికి మరింత చేరువ చేసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు, అనంతరం పార్ధ సారధి తాను రచించిన పుస్తకాలను ముఖ్యమంత్రికి అందజేశారు, ఈ సందర్భంగా. డా .పార్ధ సారధి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి సాహిత్య కార్యక్రమాలను నిర్వహించి తెలుగు సాహిత్య వైభవాన్ని ప్రపంచానికి చాటేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## లింగా కోటయ్యకు ఎమ్మెల్యే జూలకంటి నివాళులు..!





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూన్ 27;**

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల పరిధిలోని పెదకొదంగడ్ల గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు లింగా కోటయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.. గ్రామానికి చేరుకొని కోటయ్య పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, కొంగర లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, మునిగోటి సత్యానారయణ, కోదాటి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.






## ఏజెన్సీ ప్రాంతాలను భయపెడుతున్న పులి సంచారం

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్**
**ఈ.మనోహర్, జూన్ 27,**

ఏలూరు జిల్లా , పోలవరం నియోజకవర్గం ఏజెన్సీ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో గత కొన్ని రోజులుగాపులి సంచారంతో ఏజెన్సీ ప్రాంతవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పాపికొండల అభయ అరణ్యం నుంచి గోదావరిని దాటుకుని ఏలూరు జిల్లాలోకి ప్రవేశించిన పెద్దపులి గత కొన్ని రోజులుగా బుట్టాయిగూడెం మండల అటవీ ప్రాంతాలలో సంచరిస్తుంది..

అటవీశాఖ అధికారులు పెద్దపులి జాడ తెలుసుకొని దానికి మత్తు ఇవ్వడంతో కొంతసేపు మత్తులోకి వెళ్ళిన పులి వర్షం పడటంతో వెంటనే తేరుకుని మళ్ళీ అడవుల్లోకి పారిపోవడం జరిగింది.

. పెద్దపులి సంచరించే క్రమంలో పశువులను చంపుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తుంది.. అటవీ శాఖ అధికారుల అప్రమత్తమై పులి



కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ దానిని పట్టుకోవడానికి అన్ని విధాలులుగా ప్రయత్నాలు చేస్తున్నారు... శుక్రవారం సాయంత్రం పెద్దపులి కదలికలు కన్నాపురం అటవీ శాఖ పరిధి నుండి జంగారెడ్డిగూడెం అటవీ శాఖ పరిధిలో ఉన్న దొరమామిడి లో డోలుగండి ప్రాంతంలో ఉన్నట్టు అటవీ శాఖ అధికారులు తెలియజేశారు.

కన్నాపురం మరియు జంగారెడ్డిగూడెం రేంజ్ పరిధిలో ఉన్నటువంటి అటవీశాఖ అధికారులు పూర్తిస్థాయిలో ఎప్పటికప్పుడు మైకుల ద్వారా ప్రజలకు సమాచారం అందజేసి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు ఇప్పటివరకు పెద్దపులి పశువుల మీద దాడి చేసి వాటిని చంపింది కానీ ప్రజలకు ఎటువంటి హాని చేయలేదు ప్రజలకు అటవీశాఖ అధికారులు పలు సూచనలు చేశారు అడవిలోకి ఎవరు ఒంటరిగా వెళ్లవద్దని, పశువులను కాచుకునేవారు ప్రస్తుతం అడవుల్లోకి పశువులను తీసుకువెళ్లొద్దని, గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు వారి ఇళ్ల వద్ద రాత్రివేళల లైట్లు వేసి ఉంచాలి అని తెలియ చేశారు.. త్వరలోనే పులిని బంధించి సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని అటవీశాఖ అధికారులు తెలియజేశారు..
ఈ ఆపరేషన్ లో కన్నాపురం మరియు జంగారెడ్డిగూడెం రేంజ్ పరిధిలో ఉన్నటువంటి అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇంఛార్జి గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు రత్నం పేటలో పంచాయితీ బిల్లింగ్ శంకుస్థాపన తోట దొరబాబు

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది జూన్ 27**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రత్నం పేట గ్రామంలో పాడేరు నియోజకవర్గ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారి ఆదేశాల మేరకు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ లింగేటి శంకర్రావు చేతుల మీదుగా 34 లక్షల రూపాయలతో పంచాయితీ బిల్లింగ్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో మండలంలో చింతలపూడి. మూలపేట. రత్నంపేట. బాలారం. బట్ట పనుల. కినపర్తి. పంచాయతీలలో పంచాయతీ బిల్డింగులు మంజూరు అయి పనులు జరుగుతున్నవి కూటమి ప్రభుత్వంలో ఇంఛార్జి గిడ్డి ఈశ్వరి గారి ఆధ్వర్యంలో మారు మూల ప్రాంతాల్లో రోడ్లు. స్కూల్ బిల్డింగ్ లు. పంట కాలువ పనులు ముమ్మరంగా జరుగుతున్నవి
ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ డైరెక్టర్లు కూనిశెట్టి జోగారావు. B J P రిమల చంద్రరావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. గర్రెంగి రాజేశ్వరి. బండారు సాంబమూర్తి. కిని బేరి వరలక్ష్మి. మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి. నక్క రాంబాబు. ఐ టి డి పి జోగేంద్ర. కో క్లస్టర్ స్వాతికుమార్. గిరిజన మోర్చా అరిమెల రాజు. లోతా సింహాచలం. పాంగి భీమరాజు. గ్రామస్తులు మహిళలు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# జులై 1నా ముఖ్య మంత్రి పర్యటన ఖరారు

## ఎమ్మెల్యే పా శిం. సునీల్ కుమార్,



**నెల్లూరు, జూన్ 27, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా కు సి. ఎం. చంద్రబాబు పర్యటన కు రానున్నా రని ఖరారు అయిందని .గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలపరిధిలో ని పున పరి వారి పాలెం గ్రామం లో జులై 1తేది నా పెన్షన్ ను పంపిణి చేస్తా రని తెలుస్తోంది, ఈ మేరకు తమ కు సమాచారం అందిందని జిల్లా జేసీ మొగిలి. వెంకటేశ్వర్లు తెలిపారు.భారీ బహిరంగ సభ ప్రాంగణం ఇతర ఏర్పాటు పై స్థానిక నేత లతో జేసీ సమీక్షించి అధికారం గా పర్యటన వివరాలు వెల్లడిచేశారు .సి. ఎం చంద్రబాబు చిల్లకూరు పర్యటన సందర్భంగా శు క్రవారం హెలి ప్యాడ్ స్థలాని చిల్లకూరు మండలపరిధిలో ని పున పరి వారి పాలెం గ్రామం లో ప్రభుత్వం సంక్షేమ పథకాలు పైలబ్ధిదారులు అభిప్రాయాలు సేకరణ , పాఠశాలస్థితి గతులు పై ప్రజల తో మమేకమై ముచ్చటంచే అవకాశం వున్నాయితెలిపారు.అధికారులతో నాయకులు తో ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమా ర్ పశీలించారు , ఈకార్యక్రమంలో ఆర్డీఓ. అరుణ కుమారి తహసీల్దార్, మాజీ పెంచ కోన ట్రస్ట్ చైర్మన్ నానాజీ మండలటీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీలతో పాడి రైతులు అభివృద్ధి.

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



**నెల్లూరు, జూన్ 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీలతో పాడి రైతులు అభివృద్ధి చెందాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని తోటపల్లి గూడూరు మండలం కోడూరు గ్రామంలో ఆయన శనివారం పశు వైద్య శిబిరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పశు వైద్యశాల దుస్థితి గమనించి భవన నిర్మాణానికి 35 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పశుపోషణతో అదనపు పదాయాన్ని పొందవచ్చు అన్నారు. ప్రభుత్వ పరిపాలనలో వ్యవసాయం ఇరిగేషన్ శాఖలతోపాటు పశుసంవర్ధక శాఖ నిర్వీరమైనట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మినీ గోకుల మంజూరుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కు పాతరేసిన గూడూరు మున్సిపాలిటీ

- డంపింగ్ యార్డ్ గా మారిన నక్కల గిరిజన కాలనీ
- ఇళ్ల మధ్యనే డంపింగ్ యార్డ్
- గిరిజన కాలనీ అంటే అంత అలుసా!




**నెల్లూరు, జూన్ 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెల మూడవ శనివారం పారిశుధ్యం పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ స్వచ్ఛభారత్ స్వర్ణ భారత్ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. అందుకు భిన్నంగా గూడూరు మున్సిపాలిటీలో ఏ ప్రాంతంలో చూసినా చెత్త చేదారాలు తోకుప్పలు తే ప్పలుగా మురికివాడలను తలపిస్తూ ఉన్నాయి

ముఖ్యంగా గూడూరు సనత్ నగర్ గిరిజన కాలనీలో ఇళ్ల మధ్యనే చెత్త పోగులు డంపింగ్ ఏర్పాటుచేసి అక్కడ నుండి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను తరలించడం జరుగుతున్నాయి.

ఆ ప్రాంత గిరిజనవాసులు వాపో తున్నారు. ఎక్కడైనా మున్సిపల్ పరిధిలో ఇళ్లకు దూరంగా డస్ట్ బిన్ ఏర్పాటుచేసి ప్రతి ఇంటి నుండి చెత్తని అక్కడ వేసే విధంగా చూడడం జరుగుతుంది. కానీఈ గూడూరు మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యమో లేదా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం తెలియదు కానీ సనత్ నగర్ గిరిజన కాలనీ ఇళ్ల మధ్య ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ ను తలపిస్తుందని ఆవేదన చెందుతున్నారు. గిరిజనులు అంటే చులకన భాగంగా చూస్తున్నారని వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా గూడూరు మున్సిపల్ కమిషనర్ అటువైపు దృష్టి పెట్టి ఆ ప్రాంతాన్ని పరిశీలించి డంపింగ్ యార్డ్ గా ఉన్న చెత్తను తరలించేందుకుచర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# నెల్లూరు బారాషహీద్ దర్గా రెండో రోజు రొట్టెల పండుగ

**నెల్లూరు, జూన్ 27: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

అపారమైన నమ్మకం... అచంచలమైన విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం నెల్లూరు రొట్టెల పండుగ

రెండో రోజు బారాషహీద్ దర్గా వద్ద భక్తజన సంద్రం

నెల్లూరు నగరంలోని దారులన్నీ దర్గా వైపే, ఎటుచూసినా భక్తుల సందడి స్వర్ణాల చెరువు ఘాట్ల వద్ద రొట్టెల మార్పిడితో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన పండుగ

సంతాన రొట్టె కోసం భారీగా తరలివచ్చిన భక్తులు

ఉద్యోగం, గృహం, ఆరోగ్యం, విద్య రొట్టెలకు పెరిగిన డిమాండ్

గంధ మహోత్సవానికి సిద్ధమైన బారాషహీద్ దర్గా

ప్రధాన ఘట్టానికి ముందు రోజు భారీగా పెరిగిన భక్తుల రద్దీ

క్యూలైన్లలో వేలాది మంది భక్తులు,భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లింపు

రాష్ట్రం నలుమూలలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు

బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, నగర వీధులు భక్తులతో కిక్కిరిసిన దృశ్యాలు

రొట్టెల పండుగకు లక్షలాది మంది భక్తుల రాకతో నెల్లూరుకు ఆధ్యాత్మిక శోభ

# ద్వారకా తిరుమలలో ఘనంగా ముగిసిన గోశాలల

## నిర్వహణపై శిక్షణా తరగతులు.







**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 27 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో, దేవదాయ శాఖ మరియు రాష్ట్ర దేవాలయ పాలన సంస్థ ఎస్ ఐ టి ఏ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన 'ఆదర్శ గోశాలల నిర్వహణ'పై శిక్షణా కార్యక్రమం శనివారంతో విజయవంతంగా ముగిసింది.రాష్ట్రంలోని వివిధ దేవస్థానాలకు చెందిన గోశాలల ఉద్యోగులు మరియు గోపాలకులకు, గోవుల సంరక్షణలో అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, సంప్రదాయ విధానాలపై నిపుణులు శిక్షణ ఇచ్చారు. ఈ నెల 25న ప్రారంభమైన ఈ శిక్షణ తరగతులు 27వ తేదీ వరకు కొనసాగాయి.ఈ శిక్షణా కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోశాలల సిబ్బంది హాజరై, నిపుణుల సూచనలను స్వీకరించారు.రాష్ట్ర దేవాలయ పాలన సంస్థ ఎస్ ఐ టి ఏ డైరెక్టర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎన్. ముక్తేశ్వరరావు,శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం డాక్టర్ కె. శివ సాగర్ రెడ్డి పశువైద్య సహాయ శస్త్రవైద్యుడు డాక్టర్ సి.హెచ్. గౌతమ్ వర్మ తదితరులు పాల్గొని గోశాల నిర్వహణలో మెళకువలను వివరించారు.

శిక్షణ ముగింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీ వేంద్ర త్రినాథరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిక్షకులకు స్వామి వారి శేష వస్త్రం, ఫోటో మరియు ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం, శిక్షణ పూర్తి చేసుకున్న వివిధ దేవాలయాల సిబ్బందికి ధృవీకరణ పత్రాలను అందజేసి, స్వామి వారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆకస్మిక పర్యటన







**నరసాపురం జూన్ 27 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం మండలంలో స్వచ్ఛ రథం, ఫెర్రీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జెడ్పీ సీఈఓ నరసాపురం మండలంలోని రుస్తుంబాద గ్రామపంచాయతీలో స్వచ్ఛరథం వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి. జగదాంబ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వచ్ఛరథం ద్వారా సేకరిస్తున్న డ్రై వేస్ట్ (పొడి వ్యర్థాలు), పేపర్, పాత పుస్తకాలు తదితర వ్యర్థాల సేకరణ విధానాన్ని పరిశీలించారు. డ్రై వేస్ట్ కలెక్షన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని స్వచ్ఛరథం డ్రైవర్‌కు తగు సూచనలు మరియు మార్గదర్శకాలు ఇచ్చారు. అనంతరం రుస్తుంబాద గ్రామంలోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను జెడ్పీ సీఈఓ మరియు ఎంపీడీవో సందర్శించి, డ్రై వేస్ట్ మరియు వెట్ వేస్ట్ వేరు చేసే విధానం, వ్యర్థాల నిర్వహణ ప్రక్రియలను పరిశీలించారు. అలాగే నాడెప్ పిట్స్ ఎన్ ఏ డి ఈ పి ద్వారా తడి వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం నరసాపురం మండలం మాధవాయపాలెం ఫెర్రీని జెడ్పీ సీఈఓ పి. జగదాంబ ఆకస్మికంగా సందర్శించి ప్రయాణికుల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఫెర్రీలో నిర్ణయించిన సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని సంబంధిత సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో జగదాంబ సీఈఓ మరియు ఎం నాసరు రెడ్డి ఎంపీడీవో పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో భూ వివాదం.

## తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సువర్ణ రాజు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 27 ద్వారకాతిరుమల ప్రతినిధి.**




తహశీల్దార్ కి వినతి పత్రం అందజేస్తున్న జనసేన నాయకులు.



కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న జనసేన నాయకులు.

ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉప దేవాలయమైన సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి ఆలయానికి చెందిన భూమి కబ్జాకు గురికావడంపై జనసేన పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

ఈ మేరకు శనివారం జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు నేతృత్వంలో పార్టీ నాయకులు వివాదాస్పద భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సువర్ణ రాజు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ...

గత 40 ఏళ్లుగా దేవస్థానం ఆధీనంలో ఉన్న ఈ భూమిలో తులసి మొక్కలు పెంచి, స్వామివారి నిత్య కైంకర్యాలకు వినియోగిస్తున్నారని అలాంటి పవిత్రమైన భూమిని కమ్మ సేవ సంఘం పేరు మీద కొందరు వ్యక్తులు ఆక్రమించుకోవడమే కాకుండా, అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకోవడం

విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

"స్వామివారి భూముల జోలికి ఎవరైనా వస్తే వారి పతనం ఖాయం" అని ఆయన హెచ్చరించారు.ఈ ఘటనపై తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు అందజేశారు. రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, కోట్లాది రూపాయల విలువైన దేవస్థానం భూమిని తిరిగి స్వామివారి స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్లమనోహర్,రాజమండ్రిఎంపీపురందరేశ్వరిల కు ఫిర్యాదు చేసినట్లు సువర్ణ రాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వెంకట కృష్ణాపురం సొసైటీ చైర్మన్ అద్దంకి శేఖర్, గుణ్ణంపల్లి సొసైటీ చైర్మన్ అక్కిసెట్టి సుధాకర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి, సీనియర్ నాయకులు తరగళ్ళ శ్రీనివాసరావు, పి.కన్నాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు పండు, రామ సింగవరం పెద్దిరెడ్డి బాలాజీ, జి.కొత్తపల్లి మధు, గొల్లగూడెం తంబి, గున్నంపల్లిప్రతాప్,స్థానికులు పెద్దిరెడ్డి శ్రీనివాసరావు, పెద్దింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ2026 బందోబస్తు ఏర్పాట్లను

## పరిశీలించిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి

**నెల్లూరు, జూన్ 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**




బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ2026 సందర్భంగా ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజి తో కలసి పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వాజెండ్ల

ఈ సందర్భంగా దర్గా ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.

రొట్టెల పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఐజీ గారు తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి పోలీసు సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా, మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

బందోబస్తు సూచనలు:- మెయిన్ దర్గా క్యూ లైన్లు, ఘాట్ ఏరియా, గేట్1, గేట్2 వైపు నుండి వచ్చే అప్రోచ్ రోడ్లను నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్లపై ఎలాంటి అడ్డంకులు లేకుండా భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్ కార్ట్స్ లేదా ఇతర రోడ్ అబ్స్ట్రక్షన్స్ వల్ల ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.

ముఖ్యమైన ఘట్టమైన గంధ మహోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో బందోబస్తు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

దర్గా పరిసర ప్రాంతాలు మరియు పార్కింగ్ ప్రాంతాలను 96 సీసీ కెమెరాలు, 26 డ్రోన్ కెమెరాల ద్వారా 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

భారీ జనసమ్మర్థాన్ని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు దొంగతనాలు, నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, గత సంఘటనలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగావిధులు నిర్వహించాలని ఆదేశించారు.

వాహనాల పార్కింగ్ నిర్వహణ అత్యంత కీలకమని, భక్తులు తమ వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక పాస్‌లు ఉన్న వాహనాలు మినహా ఇతర వాహనాలను దర్గా లోపలికి అనుమతించరాదని స్పష్టం చేశారు.

**ట్రాఫిక్ నియంత్రణ చర్యలు:**

రొట్టెల పండుగ సందర్భంగా ట్రాఫిక్ రాకపోకలు సజావుగా జరిగేలా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని, ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును విజయవంతం చేయాలని సూచించారు.

విధుల్లో అలసత్వం, గైర్హాజరు వంటి అంశాలను తీవ్రంగా పరిగణించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌ల ద్వారా యాంటీ సబోటేజ్ తనిఖీలు నిరంతరం కొనసాగించాలని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు క్యూఆర్ రెడ్డి బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

బందోబస్తులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన వసతులు, భోజన ఏర్పాట్లు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య , ఏఆర్అదనపు ఎస్పీ ఏవి అప్పారావు గారు,,దీక్ష, ఐపీఎస్, డి.ఎస్.పి డి.ఎస్.పిలు శ్రీ ఘట్టమనేని శ్రీనివాసరావు, చంద్రమోహన్ , ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136